నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం జనవరి 10, 2025

డివిజన్‌స్థాయి క్రీడోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఈ నెల 13,14,15 తేదీల్లో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి ఆటల పోటీలను జయప్రదం చేయాలని క్రీడోత్సవాల కన్వీనర్ పొన్నం రాజు కోకన్వీనర్ బోళ్ల శ్రీకాంత్ కోరారు. గురువారం క్రీడోత్సవాల షెడ్యూల్ ప్రకటించారు. దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, నర్సంపేట, చెన్నరావుపేట, నెక్కొండ మండలాల పరిధిలోని క్రీడాకారుల జట్లు పాలుపంచుకోవాలని కోరారు. ఈ క్రీడోత్సవాల్లో కబడ్డీ, వాలీబాల్, సెటిల్ ఆటలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు కబడ్డీకి ప్రథమ బహుమతి రూ.8వేలు, ద్వితీయ బహుమతి రూ.6వేలు, తతీయ బహుమతి రూ.4 వేలు, వాలీబాల్ ప్రథమ బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు సెటిల్ ప్రథమ బహుమతి రూ.4వేలు ద్వితీయ బహుమతి రూ.2 వేల అందజేస్తామన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలు, జాగ్రత్తలపై పోలీసుల ర్యాలీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ధరించి వారి కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలని వర్ధన్నపేట ఎస్సై బి, చందర్, అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలోనికొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారికి ఇరు వైపులా హోటళ్లు, వ్యాపార సముదాయాల వద్ద రోడ్డు వెంబడి బైకులు నిలుపరాదని,



పార్కింగ్ స్థలాల్లోనే బైకులు పెట్టాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని షాపు యజమానులకు, వాహనదారులకు ఎస్ఐ చందర్ సూచనలు చేశారు. వర్ధన్నపేట కొత్త బస్టాండులో ఎస్బిఐ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, హోటళ్లు ఒకే పరిసర ప్రదేశంలో ఉండడంతో ప్రధాన రహదారిపై బైకులు అధిక సంఖ్యలో నిలిపివేస్తున్నారని, బ్యాంకుకు వచ్చే కస్టమర్లతో పాటు ఇతర పబ్లిక్ సైతం రోడ్డుపై వాహనాలును నిలపడంతో బస్టాండ్ పక్కనే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎస్బిఐ బ్యాంకు మేనేజర్‌తో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. త్వరలో పార్కింగ్ ఏర్పాటు చేసి బైకులు పెట్టేలా చూడాలన్నారు. రోడ్డు వెంట నిలిపిన ద్విచక్ర వాహనాలకు పోలీసులు బైక్ నెంబర్‌తో చలానా విధించారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీసు సిబ్బంది. ఆటో డ్రైవర్లు కన్నం కుమార్, రంజిత్ రాజు పలువురు పాల్గొన్నారు.

నరేష్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నకిలీ పత్రాలతో ఏజే మిల్లు కార్మిక భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్న నరేష్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాశిబుగ్గ ఆజంజాహి మిల్లు కార్మిక భవన్ కూల్చిన స్థలంలో ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ కార్మిక భవనాన్ని కూల్చి వేసిన



స్థలంలోనే నూతన కార్మిక భవనాన్ని నిర్మించేందుకు జిల్లా ప్రజా ప్రతినిధులు కషి చేయాలన్నారు. నరేష్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు ప్రముఖ వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయకు నరేష్‌రెడ్డి చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సోమా రామ్మూర్తి, గంగుల దయాకర్, పెరుమాళ్ళ లక్ష్మణ్, డాక్టర్ కొణతం కృష్ణ, ఆకేన వెంకటేశ్వర్లు, చిలువేరు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండాలి

డిఆర్డిఎ-సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలు నివారించుటకు కృషి చేయాలని డిఆర్డిఎ-సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ అన్నారు. గురువారం సెర్ప్ మండల కార్యాలయంలో నిర్వహించిన బృందావన మండల మహిళా సమైక్య నెలసరి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ప్రతి గ్రామంలో



జరిగే గ్రామైక్య సంఘాల సమావేశాల్లో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి యువత, వాహనదారులు వేగాన్ని నివారించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి మహిళా పై ఉందన్నారు.ఈ సమావేశంలో ఏపీఎం వేణు బీపీఎం అశోక్ మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు అరుణ సునీత సీసీలు గోలి కొమురయ్య టి రమేష్ స్వామి అనిల్ పర్వతగిరి వర్ధన్నపేట రాయపర్తి ఎస్వీబీ సిఆర్పిలు వివిధ గ్రామాల గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు బొంతల మౌనిక పద్మ నజీమా శ్వేత స్వప్న రజిత వనిత పద్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు క్రమ శిక్షణ, పట్టుదలతో చదివే విద్యతోనే ఉజ్వల భవిష్యత్ వుంటుందని మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో జిల్లా కలెక్టర్ పంపించిన నోటు పుస్తకంలు, పెన్నులు, పెన్సిళ్ళ రెండు చార్జింగ్ లైట్లు, డిక్షనరీలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం, దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నల్లా శ్రీవాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్ పురంలో జిల్లా ఇటీవల జిల్లా దూడయ్య అనారోగ్యం కారణంగా మరణించగా గురు వారం కాంగ్రెస్ పార్టీ జమాల్ పురం అధ్యక్షులు జన్ను కన కయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారికి బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా రాములు, జిల్లా వెంకన్న, బండి లచ్చయ్య, జిల్లా నరసయ్య, జిల్లా రాజబాబు, సోషల్ మీడియా బండి అనిల్ కుమార్, బండి వంశీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట



మృతుడి కుటుంబానికి గురు వారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యంను బొంత శ్రీని వాస్, కుండె కుమారస్వామి బియ్యాన్ని పంపిణీ చేశారు. చెన్నా రావు పేట గ్రామంలోని నంబర్ వన్ కాలనికి చెందిన చిలువేరు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో కొంకటి రమేష్, టేకుల కుమారస్వామి, ఆకులపెల్లి కన్నయ్య, కొంకటి రవి, టేకుల సాంబయ్య, మట్టెవాడ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

డాక్టర్ రమేష్‌నాయక్‌కు ఎమ్మెల్యే రేవూరి సన్మానం

నవతెలంగాణ-సంగెం



కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి చరిత్ర విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి పట్టా అందుకున్న సందర్భంగా సంగెం మండలం ఎలుగుర్ స్టేషన్ పరిధి రామచంద్రు నాయక్ తండాకు చెందిన గుగులోతు రమేష్ నాయక్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలోని పేద కుటుంబంలో జన్మించిన రమేష్‌నాయక్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత రమేష్ నాయక్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకొని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం రమేష్ నాయక్‌కు శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. యువత చదువుతోపాటు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సంగెం మండలం నాయకులు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1నుండి 31వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయాల్సిన విధివిధానాలను రూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలలో 75శాతం నుండి 80శాతం డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం



వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు.ఈ సమావేశంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్‌రెడ్డి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్అండ్ బీఈఈ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లులేని దళితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు నలిగింటి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలో ఇండ్లు లేని దళిత కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఖిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో దళిత వాడలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకురాలు గద్దల సుమలత అధ్యక్షతన జరిగిన ధర్నాకు హాజరైన రత్నమాల మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఖిలా వరంగల్ లో ఇల్లు లేని పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సీ బీసీ మైనార్టీ వాడలలో అనేక మందికి తల దోచుకోవడానికి పక్కాఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన పేదల తలరాతలు మాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తంచ ఏశారు. ఇకనైనా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని రత్నమాల డిమాండ్ చేశారు. దళితులకు ఉండడానికి ఇల్లు లేక పరదాలు కట్టుకొని చలికి వర్షానికి అనేక ఇబ్బందులకు జీవిస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం దళితులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ద్రోహం చేసినందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. ఎన్నికలలో చెప్పిన ఆరు గ్యారెంటీలలో



భాగంగా ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తూర్పు నియోజకవర్గంలోని దళితులు, పేదలందరికీ మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.20 లక్షలు ఇవ్వాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం క్రింద రూ.15లక్షలు, రాష్ట్రంలో రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. లేనియెడల పేదలందరినీ ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గద్దల వందన, జి. మాలతి, దాసు, భాగ్య, అమతమ్మ, మాలతి, రజిత, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫెడరలిజానికి ముప్పుగా ఉన్న యుజిసి మార్గదర్శకాలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం శాకారాశి కుంట జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో విశ్వవిద్యాలయ నిర్వహణలో గవర్నర్ల జోక్యం ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందన్నారు. కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ రంగ అనుభవాలు పాత్ర కోసం పరిగణించడానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను



ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగేటట్లు సూచిస్తూ విద్యారంగంలో కార్పోరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. వెంటనే యుజిసి నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇర్ఫాన్, బురహాన్, రహేల్, వినయ్, రంజిత్, ఉదయ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంపై డీఆర్డిఓ ఆగ్రహం

పలువురికి షోకాజు నోటీసులు, పెనాల్టీలు

నవతెలంగాణ-నెక్కొండ

ఉపాధి హామీలు రికార్డుల నిర్వహణ సక్రమంగా లేని విషయంపై సామాజిక తనిఖీలో వెల్లడైన ఆరోపణలపై జిల్లా గ్రామీణ ఉపాధి అధికారి కౌశల్యదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేస్తున్న పనికి రికార్డు నిర్వహణ, రిజిస్టర్ల సక్రమంగా లేక పోవడంపై ఆమె పలువురికి షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు ఉపాధిహామీ సిబ్బంది పనితీరుపై అసంతప్తి వ్యక్తం చేశారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి హాజరయ్యారు. సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీల్లో పలు లోపాలను డిఆర్డిఓ ముందు తనిఖీ బృందం నివేదించారు. తనిఖీ నివేదికలను పరిశీలించిన డిఆర్డిఓ పలువురికి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు వారి పనితీరు మెరుగుపరచుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు పనితీరుపై అసంతప్తి వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా చేపట్టినట్లు గుర్తించామన్నారు. గ్రామాల్లో



గుర్తించి పనులలో గ్రామపంచాయతీ తీర్మానాల నిర్వహణ సక్రమంగా లేదని రిజిస్టర్లు, జాబ్ కార్డులు సైతం పూర్తిస్థాయిలో నిర్వహించడం లేదన్నారు. పలుచోట్ల గ్రామాల్లో నాటిన మొక్కలు చనిపోయినట్లు తనిఖీ బృందం గుర్తించారని తక్షణమే చనిపోయిన ప్రదేశాల్లో మొక్కలు నాటి సంబంధిత ఫోటోలతో నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, క్వాలిటీ కంట్రోలర్ పుష్పలత, విజిలెన్స్ అధికారి మాధవి, పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్, ఏపీలో జాకబ్, బీఆర్పీ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలి : డీఐఈఓ

నవతెలంగాణ-వరంగల్

ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని, పరీక్షల సిలబస్, సిద్ధపడే విధానం తదితర అంశాలను రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీ డియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ప్రిన్సిపాళ్లను, అధ్యాపకులను ఆదేశించారు. ఇంటర్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు, మార్చిలో థియరీ వార్షిక పరీక్షా కేంద్రాలున్నాయని, ఆయా పరీక్షలకుగాను కళాశాలల ప్రిన్సిపాళ్ల రికార్డులను, వసతులను సిద్ధపరచుకోవాలని సూచించారు.గురువారం వరంగల్ పట్టణంలోని ఇస్లామియా జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు సిద్ధపడే విధానాన్ని పరిశీలించారు. వార్షిక పరీక్షలకుగాను ప్రయోగ సామాగ్రి, గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తిస్థాయి



దిశానిర్దేశం చేసారు. కళాశాలల్లో పర్యావరణ పరీక్షల రికార్డులు, అంతర్గత పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సి పాళ్లు తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల ప్యాడ్‌లు అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని కట్ర్యాయాల జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లయన్స్‌క్లబ్ 1000పిల్లర్ ఆధ్వర్యంలో పరీక్షల ప్యాడ్‌లు అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ 1000 పిల్లర్స్ హన్మకొండ క్లబ్ నుండి జీఎస్టీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహాయంతో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ రెండో ఉప గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు.



కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చొప్పరి సోమయ్య, మాజీ సర్పంచ్ సంపత్‌రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పిఈటి సోమన్న పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం కోసమే క్రీడలు

హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింతనెక్కొండ బ్రాంచ్ అధ్యక్షులు గటిక మల్లయ్య అన్నారు. మండలంలోని చింత నెక్కొండలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ యూత్ టోర్న మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు టీ



షర్టులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని, దేహదారుఢ్యానికి, ఆరోగ్య భద్రతకు క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.లు 1500, షీల్డ్‌ను మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్ అందజేయనున్నట్లు, ద్వితీయ బహుమతిని మాజీ ఎంపీటీసీ కాట్రోజు మౌనిక రాజు రూ.10వేలు, షీల్డ్ ప్రదానం చేస్తున్నట్లు క్రికెట్ యూత్ నిర్వాహకులు మియాపురం వేణు గోపాల్‌చారి, బొల్లం రాకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ యూత్ సభ్యులు అనిల్, రాజు, టోని, రాము, మహేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నెక్కొండ

రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు పరీక్షలకు అనుగుణంగా సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి అనురాధ కోరారు. గురువారం మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని గురుకుల ప్రత్యేక అధికారి రజిత, ఎంపీడీవో ప్రవీణ్, ఏవో నాగరాజుతో కలిసి విద్యార్థి



నీలకు పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. పట్టుదలతో శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించి ఆశించిన లక్ష్యం దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు డిక్షనరీలు, పెన్నులు, ప్యాడ్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు.

మోడల్ స్కూల్‌కు కిచెన్ సామాగ్రి అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అమీనా బాద్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌కి క్రీ.శే తొగరు విజయ-గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం మాజీ పిఎసిఎస్ వైస్



చైర్మన్ తొగరు చెన్నారెడ్డి కిచెన్ సామాగ్రి (గ్యాస్‌స్టవ్,మిక్సిలను) అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, కే.స్రవంతి, ఏఎన్ఎం రోజా, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు, మండల భాస్కర్, మేడి సుధాకర్, మిల్యారి అశోక్‌రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, భేతి రజాకర్ పాల్గొన్నారు.

కెనాల్ కాలువకు మరమ్మతులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ పరిధిలోని గుగులోతు తండా గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త గుగులోతు వీరన్న నాయక్ తన సొంత డబ్బులతో గురువారం ఎస్సారెస్పీ కెనాల్ కాల్వకు జేసీబీ సహాయంతో కాలువలో ఉన్న మట్టి చెత్తాచెదారాన్ని తీయించారు.ఎండాకాలంలో పంటలకు సాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయంగా



చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ చందు, నాయకులు సునీల్, యాకు, అనిల్, రాము, శంకర్, శ్రీను, దస్సురీ జూమ్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే పోటీతత్త్వం అలవర్చుకోవాలి

నవతెలంగాణ-సంగెం

విద్యార్థులు పాఠశాలలో పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాల అధిరోహించడానికి పాటుపడాలని కార్యదర్శి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. గురువారం మండలంలోని కాపుల కానిపర్తి జడ్‌పి హెచ్ఎస్, సంగెంలోని విద్యా భారతి హై స్కూల్‌లో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా



పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం అన్ని రంగాలలో పిల్లలు అత్యున్నత ప్రతిభను కనబరుస్తున్నారని, చిన్నప్పటి నుండే వికాసం,విజ్ఞానం పెరిగే విధంగా అలవాట్లు, ఆలోచనలు ఉండాలన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వచ్చే మూడేండ్లలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేలాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. విద్య మానవ అభివృద్ధికి చాలా ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాలలో డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని అన్నారు. సుమారు 2000మంది విద్యార్థిని,విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి, ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులకు సమాజంలో జరిగే అంశాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్య పరుస్తున్నామన్నారు. ముఖ్యంగా బాలల హక్కులు,రక్షణ చట్టాలు, సహకార వ్యవస్థలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని అన్నారు. సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 18మంది విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కళావతి, కాపులకానిపర్తి ప్రధానోపాధ్యాయురాలు శోభరణి, చందర్, మధు,ఉపాధ్యాయులు సీతదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పెద్దకోర్పోలులోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి రజిత ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో గెస్ట్‌లెక్చరర్‌గా గణితం బోధించుటకు బీఎస్సీ బీఈడీ చదివిన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.ఈ నెల 10,11తేదీల్లో పాఠశాలలో బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల దరఖాస్తులు అందించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్

నవతెలంగాణ-నయీంనగర్



ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టుచేసి వారి వద్ద నుంచి 6 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు హనుమ కొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీసుస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సుబేదారి ఇన్‌స్పెక్టర్ పి.సత్యనారాయణరెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అదాలత్ సెంటర్‌వద్ద సుబేదారి సబ్‌ఇన్‌స్పెక్టర్ గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వ్యవహరిస్తుండడంతో వారిని పట్టుకుని విచారించగా హనుమకొండ మచిలీబజార్, పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముసుకుల అఖిల్, ముసుగుల అభిరామ్, ముస్కల సిద్ధార్థ, ముసకల మధుసూదన్‌లు సుబేదారి, కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్, సాయినగర్, బాలసముద్రం, భవానినగర్, నయీంనగర్, అమరావతి నగర్ ప్రాంతాల్లో ఇళ్లల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను చోరీచేసి వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. విచారణ సమయంలో నలుగురు నిందితుల నుండి రూ.4.60 లక్షల విలువగల 6 ద్విచక్ర వాహనాలు, మూడుసెల్‌ఫోన్ల స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీన చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ గాలిబ్, ఏఎస్ఐ పాపయ్య, హెడ్‌కానిస్టేబుల్ రోషన్ అలీ, కానిస్టేబుల్ అఖిల్, పోలీస్‌సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామారావు, ఫణి, ఘాలిబ్ లు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వేలేరు



ఎంఆర్సీ, జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో డీటీఎఫ్ వేలేరు మండలశాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు మాట్లాడుతూ డీటీఎఫ్ అంటే వృత్తినిబద్ధత-సామాజిక బాధ్యత అని తెలియపరుస్తూ తెలంగాణలో కామన్ విద్యా విధానం అమలు చేసినప్పుడే సామాజిక, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మొగిలిచెర్ల చంద్రమౌళి, ఇన్చార్జి హెచ్ఎం ఎ.జ్ఞానేశ్వర్, డీటీఎఫ్ మండల బాధ్యులు బానోతు రవి, బొచ్చు అశోక్, టి.చక్రపాణి, కే.మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

నవతెలంగాణ-దామెర



రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు బీఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు. దామెర మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన నవచేతన ఆటో యూనియన్, డప్పు కళాకారులు 50మంది, కార్యకర్తలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా కాంగ్రెస్ కండువాలను కప్పిసాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, బిల్లారమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలపాక శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సీపీకి ఆహ్వానం

నవతెలంగాణ -ఐనవోలు



ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను ఈవో అద్దంకి నాగేశ్వరరావు, అర్చకులు నందనం భానుప్రసాద్, పాతర్లపాటి నరేష్ శర్మలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన కోనగంట్ల టోనీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి మృతుని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ పరామర్శలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మొద్దం కృష్ణంరాజు, మం డల యూత్ జనరల్ సెక్రెటరీ సిలివేరు రాజు ,సిలివేరు బిక్షపతి, సిలువేరు ప్రసంగి, మాదాసికుమారస్వామి, సిలువేరు భాస్కర్, సిలువేరు వేణు, బొల్లంపల్లి ప్రభుదాస్, సిలువేరు ప్రదీప్, రాచర్ల సురేష్, కంది కమలాకర్‌రెడ్డి, రేవుల రాజేష్, దురిశెట్టి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ కార్మికుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఐనవోలు

ఇటీవల మృతిచెందిన పెయింటింగ్ కార్మికుడు జన్ను సుభాష్ కుటుంబానికి నేతాజీ పెయింటింగ్ యూనియన్ కొండపర్తి అధ్యక్షులు కట్కూరి రాజు ఆధ్వర్యంలో మానవత దృక్పథంతో తోటి కార్మికులు, మేస్త్రీలు వారి కుటుంబానికి అండగా నిలిచి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మత్స్య పారిశ్రామిక సంఘాలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-దామెర

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను బలోపేతం చేయాలని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ సెక్రటరీ సొప్పరి రాజేష్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సహకార సంఘాలను నూతన సభ్యత్వ నమోదును కల్పిస్తూ బలోపేతం చేయాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి మెమోరాండంసమర్పించారు. చాలాకాలంగా నూతన సభ్యత్వ నమోదుకు సభ్యులు ఎదురుచూస్తున్నారన్నారు.ఈసందర్భంగా సాయికుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం సిద్దాపూర్ హైస్కూల్‌లో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా రైటింగ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు.విద్యార్థులను చదువులో ప్రోత్సహించడం కోసం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్‌చైర్మన్ తంగెళ్లపెల్లి తిరుపతి స్ఫూర్తితో ఈకార్యక్రమం చేపట్టినట్టు మందరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆళ్ల దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడెపాక నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఆందోళన వీడాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

పదో తరగతి చదివే విద్యార్థులు మానసిక ఆందోళన వీడి, మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహాసిత్ అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరి కేజీబీవీ గురుకులంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వాసవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆందోళన తగ్గించుకోవడానికి పలు మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన, డాక్టర్ చైతన్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు



చలివాగు చెక్‌డ్యాంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 35 ఏళ్ల వయసు, ఐదు ఫీట్ల ఎత్తు ఉన్న వ్యక్తి మృతదేహం చలివాగు చెక్‌డ్యాంలో ఉందని పంచాయతీ కార్యదర్శి పీ.జితేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి ఎడమ పక్కఎముకపై పుట్టుమచ్చ, కనుబొమ్మలపై పులిపుర్లు ఉన్నాయని వివరించారు. ఆచూకి తెలిసిన వారు పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని సీఐ కోరారు.

సొసైటీలు వార్షిక ప్రణాళికలను అమలు చేయాలి

- టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-ఐనవోలు



సొసైటీలు వార్షిక ప్రణాళికలను అమలు చేస్తూ ఆర్థికపురోగతి సాధించాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని నందనం ఎఫ్ఎస్‌సీఎస్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని రైతులదరికి చేర్చాలన్నారు. రైతులకు పంట రుణాలు సకాలంలో పంపిణీ చేసి సొసైటీని ఆదర్శంగా నిలపడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై, కర్షక మిత్ర, కొత్త పంట ఋణాలు, బంగారం రుణాలపై, రైతు రుణమాఫీపై, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు రాజు, బాబు, చిరంజీవి, రామచందర్, సంపత్ రావు, బుచ్చిరెడ్డి, సీఈఓ సంపత్ పాల్గొన్నారు.

జ్యోతిబసునగర్ ఫేస్-2 కాలనీవాసులకు ఇళ్లు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పెద్దమ్మ గడ్డ ఏరియా జ్యోతిబసు నగర్ ఫేస్-2 కాలనీవాసులు గత 20ఏళ్లుగా నివాసముంటున్న వారందరికీ వ్యక్తిగత పట్టాలిఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని సీపీఐ (ఎం) జిల్లాకార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు హనుమకొండ నార్త్ ఏరియాకమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లుగా పైగా ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని అక్కడే నివాసంఉంటున్నారని వీరికి ప్రభుత్వం నుంచి కరెంటు మీటర్లు, హౌస్‌హోల్డర్ నంబర్లు, ప్రభుత్వ గుర్తింపుకార్డులు, ఓటర్ ఐడి లాంటివి కలిగి ఉన్నారని ఆయన తెలిపారు.

జీవో నెంబర్ 58 ప్రకారంగా ఇంటిపట్టాకు గతంలోనే దరఖాస్తు చేయడంతో ఉన్నారు. సర్వే చేయడం జరిగింది. పట్టాలు రెడీగా ఉన్నాయని గత ప్రభుత్వం చెప్పినా నేటికీ వీరికి పట్టాలు రాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం సొంతస్థలం పట్టా కలిగి ఉండాలని నిబంధన పెట్టడంతో ఈ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే అవకాశం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే వీరందరికీ వ్యక్తిగత పట్టా ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్, నాయకులు నవీన్, అభిరామ్ రాజ్ శ్యామ్ రమ, విజయ, రజినీ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ మార్గదర్శకాలు ఫెడరలిజానికి ముప్పు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్
- కేయూ మొదటి గేటు ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యూజీసీ మార్గదర్శకాలు ఫెడరలిజానికి పెనుముప్పు అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్టయూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో ఉపాధ్యాయులు అకడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు నిబంధనలు 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కేయూ మొదటి గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్,మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు ప్రభుత్వరంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ సభ్యులు అజయ్,మల్లేష్,రాహుల్ సందీప్,రత్నాకర్, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఫ్లెక్సీలు చించివేత అమానుషం

- కేవీపీఎస్ ప్రధాన జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నడికూడ

పరకాల పట్టణంలోని ఆర్టీసీ డిపోకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఫ్లెక్సీలు చింపడం అమానుషమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. గురువారం పట్టణంలోని హుజురాబాద్‌రోడ్‌లో ఉన్న ఆర్టీసీ డిపోను కేవీపీఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో మంద సంపత్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం అగ్రవర్ణాల ఉద్యోగస్తులు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల ఫ్లెక్సీలను చించిన విషయంపై బాధిత ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులను వివరణ అడిగి తెలుసుకొని టీజీఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులను అవమానపరుస్తూ అగ్రవర్ణ ఉద్యోగస్తులు వేధిస్తుండడం బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ప్రతిఘటిస్తామని అగ్రవర్ణ ఉద్యోగస్తులపై ఆగ్రహంవ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక డిపో మేనేజర్ రవిచందర్ ఫ్లెక్సీలు చింపిన అగ్ర కులాల ఉద్యోగస్తులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. సంస్థలో ఉద్యోగం చేసే వారంతా ఒకే వర్గానికి చెందిన వారిగా ఉండేలా చూడాలని డిపో మేనేజర్ ను కోరగా భవిష్యత్‌లో ఇలాంటివి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు డిపో మేనేజర్ పేర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పట్టణ కార్యదర్శి అంబాల రవీందర్, అధ్యక్షులు కుమార్, ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల సంఘం డిపో అధ్యక్షులు గోవర్ధన్ ,కార్యదర్శి ఈఆర్.ప్రసాద్, ట్రెజరర్ సునీత, నాయకులు రమేష్, మోహన్, సురేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్వెస్టు గణిత ఒలింపియాడ్‌లో 'రామన్' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నయీంనగర్



క్వెస్ట్ ఒలింపియాడ్, హైదరాబాద్ గణితంలో జాతీయ స్థాయిలో ప్రతిభపాటవ పోటీల్లో రామన్ విద్యార్థులు 2000 లోపు 150 ర్యాంకులు సాధించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం డైరెక్టర్ పురుషోత్తం తీర్థాల మాట్లాడుతూ క్వెస్ట్ ఒలంపియాడ్ ఫలితాల్లో రామన్ విద్యార్థులు 2000లోపు 150ర్యాంకులు సాధించగా అందులో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 100లోపు ర్యాంకులను 21 మంది విద్యార్థులు సాధించారని,3వ తరగతి నుండి విభాస్ కాష్యస్ 6వ ర్యాంకును, శ్రీవర్షిణి 33వ ర్యాంకును, 7వ తరగతి నుండి రిషిక్‌ఆశ్రమ్ 9వ ర్యాంకును, మిథాస్ట్ రెడ్డి 18వ ర్యాంకును, నందహరినాథ్ రెడ్డి 19వ ర్యాంకును, అజీజ్ ఖాన్ పథాన్ 24వ ర్యాంకును, అభిరానందన్ 25వ ర్యాంకును, నాగశ్రీయజ్ఞిక్ 26వ ర్యాంకును, యశవర్ధన్ 27వ ర్యాంకును, 8వ తరగతి నుండి యశస్విని 3వ ర్యాంకును, శ్రీహర్షిక 28వ ర్యాంకు, ఎం.అనన్య 31వ ర్యాంకు, 9వతరగతి నుండి హనీష్ 29వ ర్యాంకు, సాయిప్రజ్ఞవ్‌రెడ్డి 30వ ర్యాంకు, 10వతరగతి నుండి సూర్య వైష్ణవి 6వ ర్యాంకు, అశ్విన్ వర్మ 13 ర్యాంకు, మోహిత్‌రెడ్డి 20వ ర్యాంకు, చంద్రిక 23వ ర్యాంకు, పునీత్ రామ్ సదన్ 24వ ర్యాంకు, సాయి రిత్విక్ 26వ ర్యాంకు, సాయి శ్రీకర్ 27వ ర్యాంకు జాతీయ స్థాయిలో సాధించారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని అన్నారు.

అనంతరం అధ్యాపక బృందం జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంటు రాజేష్‌కుమార్ రామినేని, మడికొండ ప్రిన్సిపాల్ స్రవంతి, హన్మకొండ ప్రిన్సిపాల్ రజిత, గణిత అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'త్రివి' స్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నక్కలగుట్ట



'రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం' అనే నినాదంతో నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశానుసారం వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ గురువారం హంటర్ రోడ్‌లోని త్రీవి స్కూల్లో రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ చిన్న వయసు నుండే పిల్లలు ట్రాఫిక్ రూల్స్ పట్టికపై అవగాహన కలిగి ఉండాలని, తమ తల్లిదండ్రులు బయటికి వెళ్లే క్రమంలో బండి కీస్‌తోపాటుహెల్మెట్ అందించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకుండా, మందుతాగి డ్రైవ్ చేయకుండా తల్లిదండ్రులకు ప్రతిరోజు గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రామారావు, ప్రిన్సిపాల్ రిజ్వానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య

నవతెలంగాణ-సుబేదారి



కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తూ ఉద్యోగం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న హనుమకొండ కలెక్టరేట్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. గురువారం 49వ డివిజన్‌లో మున్సిపల్ కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 65వేల మంది మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ బరుపట్ల మహేష్, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

- కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రతీఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కేయూవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఎంబీఏ విభాగం ప్రాంగణంలో గురువారం వన మహోత్సవంలో కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ స్వామి, డాక్టర్ సురేష్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ ఓ రవీందర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుచరిత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సాహితి, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ సునీత డాక్టర్ మయూరి, బోధ నేతర సిబ్బంది రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీజీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువా రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు , జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి పెరుమాండ్ల రాజేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోల రాజేష్, శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాధవరెడ్డి, పెద్ది ఆంజనేయులు, శ్రీనివాసరావు, సంతోష్, సతీష్‌రెడ్డి, శేషగిరి, యాజ్ఞాని, విక్రమ్, వినయ్, సాయిరాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మోటర్ దొంగలు అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు



వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంటు మోటార్ దొంగలించిన దొంగలను ఆత్మకూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. స్థానిక సీఐ ఆర్.సంతోష్ కుమార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గురువారం అక్కంపేట జయశంకర్ విగ్రహం వద్ద ప్రాంతంలో వాహన తనిఖీ చేస్తుండగా పల్సర్‌వాహనంపై వెళుతున్న అక్కంపేటకు చెందిన పెండ్లిరాజు, అమ్మి రజినీకాంత్‌లు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకోని విచారించగా మోటార్ సైకిల్‌తో పాటు ఒక 3హెచ్‌పి మోటార్‌పంపు దొంగలించినట్ల సీఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

క్రెడాయ్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్ నగరంలో క్రెడాయి చాప్టర్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోను ఈనెల 11, 12, హనుమకొండ పిజిఆర్ గార్డెన్‌లో నిర్వహించబడుతుందని క్రెడాయి రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఇల్లు లేదా విల్లాస్ అపార్ట్మెంట్‌లు కొనుగోలు చేయాలనుకునేవారు సొంతంగా ఇల్లు కొనుక్కునే వారికి సౌకర్యంగా ఉండేందుకు నగరంలో నిర్మాణం అవుతున్న అన్ని అపార్ట్మెంట్లో విల్లాల లేఔట్స్ ఇంటి నిర్మాణంలో కావలసిన ప్రోడక్ట్‌ను అన్నింటి సమాచారం తెలుసుకోవడానికి లోన్ సాకార్యం కోసం వివిధ బ్యాంకులను ఒకే వేదికపై తీసుకువచ్చే మా ప్రాపర్టీషోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాజీపేట్, హనంకొండ, వరంగల్, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి వైస్ ప్రెసిడెంట్ ఎస్.అమరేందర్ రెడ్డి, ఎస్.అమరలింగేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, సెక్రటరీ జె.మహేందర్, జి.రాజేందర్‌రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, ఎ.నాగరాజ్, డి.హరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


యువతీని వేధించిన కేసులో నిందితుడికి జైలుశిక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

యువతీని వేధించిన కేసులో యువకుడికి కోర్టు జైలుశిక్ష విధించినట్లు సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తూ ఉన్న ఒక యువతీని అదే గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకుడు వేధించడంతో ఆ యువతీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహిళా వేధింపుల కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా ముద్దాయికి న్యాయమూర్తి జైలుశిక్ష విధించారన్నారు. మహిళలపట్ల అమర్యాద పూర్వకంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురిచేసినా చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూరు



వివాహం కావడం లేదని జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని హౌజుబుజుర్గులో చోటు చేసుకుంది. సీఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హౌజుబుజుర్గుకు చెందిన మండ కమలాకర్ (37) అనే వ్యక్తి మిషన్‌భగీరథ పరకాల సబ్‌డివిజన్ లో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఎన్నిసంబంధాలు చూసినా కుదరక పోవడంతో జీవితంపై విరక్తి చెందిన కమలాకర్ బుధవా రం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతు డి తల్లి సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉపాధిహామీ ప్రజావేదికలో ప్రజలు కరువు !

● సమాచారం ఇవ్వని ఉపాధిహామీ సిబ్బంది



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం సామా జిక తనిఖీ ప్రజావేదికలో ప్రజలు కరువయ్యారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో మండలం లోని వివిధ గ్రామాల్లో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బ ఒందం నిర్వహించిన నివేదికలు ప్రవేశపెట్టారు. అయితే ఉపాధిహామీ సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు,ఉపాది కూలీలకు డప్పు చాటింపు చేయించకపోగా ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ప్రజావేదికలో ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడం గమనార్హం.

భద్రత నియమాలు పాటించాలి

● వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవరావు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా భూపాలపల్లి బస్ డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో మెయింటెనెన్స్ డే జరిపారు. వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు గురువారం భూపాలపల్లి డిపోను సందర్శించి ప్రతి ఒక్కరూ భద్రత సూత్రాలను పాటించాలని సూచించారు. భూపాలపల్లి డిపోలో ఎంకే స్వామిని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ ఇందు, జి ఆర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పోరుకు రెడీ !

- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న యంత్రాంగం
- బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు పూర్తి
- సర్పంచ్ ఓటుకు గులాబీ,
- వార్డు మెంబరు తెలుపు రంగు పత్రాలు
- ఓటరు జాబితా, గుర్తుల ఖరారు
- రిజర్వేషన్ల ప్రకటనే తరువాయి
- ఆ వెంటనే ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం



నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లె పోరుకు సర్వం సన్నద్ధమైంది. ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రకటించడమే ఆలస్యం.. ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక, తుది ఓటర్ల జాబితా ప్రకటన వంటి పనులు పూర్తయ్యాయి. బ్యాలెట్ బాక్సులను సైతం రెడీ చేశారు. సర్పంచ్ స్థానాలకు పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా 30 గుర్తులు. వార్డు సభ్యుల కోసం 20 గుర్తులను ఈసీ ఖరారు చేసింది. సర్పంచ్ పోలింగ్ కు పింక్ (గులాబీ) కలర్ బ్యాలెట్ పత్రం, వార్డు సభ్యుల ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాన్ని సిద్ధం చేశారు. వీటి ముద్రణకు టెండర్లు కూడా ఖరారైనట్లుగా తెలుస్తోంది.

జనాభా ప్రతిపాదికన స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల నిర్వహించిన ఇంటింటి సమగ్ర సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు చేయాలని భావిస్తోంది. ఇంటింటి సర్వేలో భాగంగా కులాల వివరాలను కూడా సేకరించింది. ఈ డేటా కంప్యూటరీకరణ ప్రక్రియ దాదాపు పూర్తయింది. బీసీ కమిషన్ ద్వారా ఈ నివేదిక ప్రభుత్వానికి త్వరలోనే అందనుంది. ఈ రిజర్వేషన్ల ప్రకటన రావడమే ఆలస్యం..

మల్హర్‌రావు మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 128 వార్డులకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. వీటి పరిధిలో మొత్తం 22,347 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 11,890 మంది పురుషులు, 11,567 మంది మహిళలు, 8 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. నిజానికి గతేడాది జనవరి చివరి నాటికే కొత్త పాలక వర్గాలు కొలువుదీరాల్సి ఉంది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసి, ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చారు. పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

గుర్తులు ఖరారు...

సర్పంచ్ లను ఎన్నుకునేందుకు బ్యాలెట్ పత్రంలో చేతికర్ర, మంచం, దోర్ హ్యాండిల్, బిస్కెట్, వేణువు, జల్లెడ, పలక, టేబుల్ బ్యాటరీ, లైట్, బ్రష్, పడవ, చైను, చెప్పులు, గాలిబుడగ, కత్తెర, స్టంట్స్, టూత్పేస్ట్, రిమోట్, బ్యాట్, ఉంగరం, ఫుట్బాల్, లేడీస్ పర్సు, పాన్, చెత్తడబ్బా, వజ్రం, కొబ్బరి చెట్టు, బెండకాయ, నల్లబోర్డు, బకెట్ తదితర గుర్తులను కేటాయించారు. అదే విధంగా వార్డు సభ్యుల గుర్తులను కూడా ఖరారు చేసింది. పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలిండర్, గౌను, విజిల్, కుండ, గరాటా, కూకుడు, డిష్ యాంటీనా, ఐస్క్రీం, గాసుగ్లాసు, పోస్టు డబ్బా, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ, కర్రబంతి, నెక్లై, విద్యుత్ స్తంభం, కేటిల్ తదితర గుర్తులను ఖరారు చేసింది. వీటితో పాటు నోటా గుర్తు కూడా ఉంటుంది.



పీహెచ్‌సీల నిర్మాణ పనుల్లో జాప్యం

● ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగిర్తిపేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022లో పూర్తి చేయాల్సి ఉందని, ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కాంట్రాక్టర్ ను మార్చి పనులు ప్రారంభించాలని, కాంట్రాక్టరును తొలగించి, కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తాడిచర్ల, మహాముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరి కొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మల్హర్ మండలం వల్లంకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాలు వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పలిమెల, ఘోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్ లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ ఈ వెంకటేశ్వర్లు, సీపీఓ బాబురావు, టిజిఎంఐడిసి డీఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని డీఎంహెచ్ఓ సిహెచ్ మధుసూదన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. గర్భిణులకు మెరుగైన సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వచ్చేలా చూడాలన్నారు. సాధారణ కాన్పు జరుగునట్లు చూడాలన్నారు. ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు. చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు 100శాతం ఉండాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని అన్నారు. ఎన్‌సి డి, డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి మందులు అందించాలని సూచించారు. అనంతరం పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 104,108, సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ అయినటువంటి పలిమెల ఆసుపత్రికి కావలసిన ప్లాన్ ఇవ్వాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీ సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలని అన్నారు. ట్రైబల్ పీహెచ్‌సీలు అం బటిపెల్లి, అజాంనగర్, మహముత్తారం, కళాజాతర ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలు తెలియజేస్తామన్నారు. ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు పెట్టాలని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి రాథోడ్, పీఓలు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ ,డెమో శ్రీదేవి, డీపీహెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, ఎంఎలు, ఫార్మసిస్టులు, పాల్గొన్నారు.



టీజీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజీఓ క్యాలెండర్‌ను గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... టిజిఓ క్యాలెండర్ రూపకల్పన చేయడం పట్ల అభినందించారు. ఉద్యోగులు, ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయభాస్కర్, సంధాని, డాక్టర్ మధుసూదన్, సిద్ధార్థ, వాలియానాయక్, రాములు, శ్రీనాథ్, చిన్నయ్య, గోపాల కృష్ణమూర్తి, ఖాజా మొహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఆర్టీవో సందాని

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని భూపాలపల్లి ఆర్టీవో సందాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సంధాని పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కేన్సిల్, ట్రిపుల్ రైడింగ్ పట్టుబడితే రూ.10000 వరకు ఫైన్ ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని, బాలలు డ్రైవింగ్ చేస్తే వాళ్ళకి వెహికల్ ఇచ్చిన వాళ్ళకి 6 నెలల జైలు శిక్ష పడుతుందని అన్నారు. ద్విచక్రవాహ నదారులు హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి పోలీస్ సిబ్బంది ఆస్లాం, లింగన్న, నవీన్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.



తిలక్‌బాబు మరణం నవతెలంగాణకు తీరని లోటు

● సీపీఐ(ఎం)భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ బాబు గుండెపోటుతో మరణించడం విషాద సంఘటన అని ఆయన మరణం నవతెలంగాణ దినపత్రికకు తీరని లోటు అని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నివేస్వీకే ఫంక్షన్ హాల్‌లో జరిగిన తిలక్ బాబు దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి రెడ్ సెల్యూట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల్నె తిలక్‌బాబు గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజాశక్తి పేపర్ నుండి కొనసాగుతూ... నేడు నవతెలంగాణలో మానవీయ కోణాలలో వార్తలు రాస్తూ ప్రజలు, పాఠకుల మన్నలను పొందాడని, ఆయన మరణం మండల ప్రజలతోపాటు నవతెలంగాణ పత్రికకు తీరని లోటు అన్నారు. ఒక నిస్వార్థమైన విలేకరిని కోల్పోవడం బాధాకరమన్నారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్, భూపాలపల్లి జిల్లా నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, భూపాలపల్లి జిల్లా ఏడివిటీ ప్రభాకర్, మలహల్‌రావు రిపోర్టర్ చింతల కుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

● రూ.29.693 వేలు జరిమానా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఉపాధి హామీ కింద ఏప్రిల్ 1,2023 నుంచి మార్చి 31, 2024 ఆర్థిక సంవత్సరం మండలంలో చేసిన సిసి రోడ్లు, కిచెన్ సేడ్స్,మురికి కాల్వలు, పూడికతీత,మట్టి రోడ్లు,వన నర్సరీలు,మొక్కలు నాటడం తదితర పనులకు సంబంధించిన రూ.7,27,87,063కోట్ల పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం తాడిచెర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో చేసిన పనులపై ఆడిట్ బఒందం వారం పాటు ప్రత్యక్షంగా తనిఖీ చేసి రికార్డులను చూడడం, అవ కతవకలను గుర్తించారు. ఆ అవకతవకలను ప్రజా వేదికలో చదివి వినిపించగా బాధ్యులపై క్రమశిక్షణలలో బాగంగా సిబ్బందికి పెనాల్టీ, రికవరీ రూపేనా రూ.29.693 వేల జరిమానా ప్రజా వేదిక డిఆర్డీఓ అధికారి నరేశ్ విధించారు. ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ.. సామాజిక తనిఖీలో వచ్చిన అభియోగాలపై సిబ్బందికి త్వరలో జిల్లా కార్యాలయం నుంచి షోకాజు నోటీసులు జారీ చేసి అనంతరం శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా విజిలెన్స్ అధికారి మంజుల, క్వాలిటీ కంట్రోల్ అధికారి కె ధరమ్‌సింగ్, అంబడ్స్‌మెన్ ఆర్ శ్రీనివాస్, ఏ వీంద్రనాథ్, ఎంపీడీఓ శ్యాంసుందర్ ఉపాధి హామీ ఎపిఓ హరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ కిరణ్ ఖరే పరామర్శ



నవతెలంగాణ-భూపాలపల్లి

30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య ఏ సమ్మయ్య కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే సందర్శించా రు. గురువారం భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువుల సరుకులను అందజేశారు. అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కు టుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, వారి ఆరోగ్య పరిస్థితిని అడి గి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. మచ్చ సోమయ్య ఏ సమ్మయ్య అడవి వీడి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసుల నిఘా ఉందని, ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్ లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్, ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అం దేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కొండపర్తిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు

● ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. గురువారం మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ కు మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రేం లచ్చు పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ అధికారులు, గ్రామస్తులతో అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో మంత్రి ధనసరి సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా, సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారని సంతృప్తివ్యక్తం చేశారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంట ర్లను ఏర్పాటు చేస్తామన్నారు. స్కూల్, అంగన్‌వాడీ భవనాలకు కాంపౌండ్, టాయిలెట్స్, వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్స్, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోండని, త్వరలో ఒక్కొక్క కుటుంబానికి రూ.5లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డీఈ పులుసం నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయశాఖ అధికారి ఎం శ్రీధర్, తహసీల్దార్ జగదీష్, ఎంపీడీవో సుమన వాణి, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు బదిలీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ఇద్దరు పంచాయతీల కార్యదర్శులను జిల్లా ఉన్నతాధికారులు బుధవారం బదిలీ చేశారు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె.కిషోర్ కుమార్‌ను కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, కమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జంపాల అరుణ్‌ని జిల్లాలోని వాజేడు మండలం పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పోరిక రూపసింగ్‌కి మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పూర్తి అదనపు భాద్యతలు అప్పగిస్తున్నట్లు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారే చేశారు.

బదిలీ నిలిపివేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మంగపేట

కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డి వారి స్వార్ధ ప్రయోజనాల కోసం హై కమాండ్ కు ఇచ్చిన తప్పుడు సమాచారంతో కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్‌కుమార్‌ను అర్ధాంతంగా బదిలీ చేయడం సరికాదని కమలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల అత్యవసర సమావేశాన్ని గ్రామ కమిటీ అధ్యక్షుడు బెవర సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జంపాల అరుణ్ కుమార్ జాయిన్ అయినప్పటి నుండి గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తున్నారని, గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నాడని అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డి వారికి పనులు ఇవ్వడంలేదనే అక్కసుతో గ్రామాభివృద్ధి అడ్డుకోవాలనే కుట్రతో మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు పంచాయతీ కార్యదర్శిపై తప్పుడు సమాచారం ఇచ్చి బదిలీ చేయించారని అన్నారు. ఈ విషయంలో హై కమాండ్ ఆలోచన చేసి కార్యదర్శి బదిలీని నిలిపివేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న పెద్ది నర్సింహరావు, తూడి భగవాన్ రెడ్డిలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ కార్యక్రమాలను మూకుమ్మడిగా బహిష్కరిస్తామని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్య క్షులు గుమ్మడి సోమయ్య, మాజీ ఎంపీటీసీలు లావుడ్యా శ్యాంలాల్, చింతా సు రేష్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు తలారి గోపాలరావు, ఎండీ మహమ్మద్, ఆకు అశోక్, అజ్మీరా రాజు, పాడి చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.





సురగొండయ్య గుట్టను చెన్నై బైబిల్ కాలేజ్ విద్యార్థుల సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉన్న సురగొండయ్య గుట్టం ప్రాంతంలోనే రాక్షస గుహలను, సమాధులను గురువారం చెన్నై బైబిల్ కాలేజీ యజమాన్యం, విద్యార్థులు సందర్శించి పరిశీలించారు. అక్కడ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రకు ఆనవాళ్లు.. దామెరవాయి రాక్షస గుహలు అని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న మరో అదుతేం అని వీటిని పర్యట ఆకర్షణగా మార్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేయాలన్నారు. వీటిని పర్యాటక ఆకర్షణగా మార్చేందుకు కషి చేస్తే బాగుంటుందన్నారు. రాక్షస గుహలు చరిత్రకు ఆనవాలుగా మిగిలాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి 105 కిలోమీటర్ల దూరంలో దామెరావాయి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల అడవిలో సూరగొండయ్య గుట్టపై సుమారు 125 ఆదిమానవుల సమాధులు దర్శనమిస్తాయని తెలిపారు. సురగుండయ్య గుట్టకు కుడి, ఎడమైపు వాగులు ప్రవస్తుండడంతో ఈ అద్భుత ప్రవేశం పర్యాటకులను ఆకర్షిస్తూ ఆనందాన్ని అందిస్తుందని తెలిపారు. వారి వెంట దామెరవాయి నాయకులు బాగే నర్సింహులు, పాస్టర్ యాలం సతీష్, పాయం సమ్మయ్య, చిట్టిబాబు ప్రకాష్, బైబిల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాలు పోలీసులు గౌరవిస్తారు

ఏఎస్పీ శివంఉపాధ్యాయ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి సూచనలను సలహాలను గౌరవి స్తామని ఏఎస్పీ శివంఉపాధ్యాయ అన్నారు. మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్ సబ్ డివిజన్‌లో గురువారం ఏఎస్పీ తెలంగాణపోలీసుల సేవలపై ప్రజల అభి ప్రాయ సేకరణఅనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాల మేరకు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపా రు. పోలీసులు అందిస్తున్న సేవలపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలను తెలియ జేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసు కురావడం జరిగిందన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజలు వారి సమస్యలను తెలియజేయాలన్నారు. ప్రజల సమస్యలే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంల సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ వాజేడు మండలం పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్, వెంకటాపురం సీఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై రాజకుమార్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.




యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

● టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు

నవతెలంగాణ -ములుగు

టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు సమిష్టిగా కృషిచేసి యూనియన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు పిలుపునిచ్చారు. యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన గురువారం టీఎన్జీవో భవన్ ములుగులో నిర్వహించారు. ప్రిపరేషన్ ఆఫ్ క్యాలెండర్, డైరీ- 2025, యూనియన్ సభ్యత్వ నమోదు, హౌసింగ్ సొసైటీ ఏర్పాటు, యూనియన్‌లో ఖాళీ అయిన పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, అన్ని శాఖల ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గసభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డా క్షేమం..



నవతెలంగాణ-వెంకటాపురం

108లో ప్రసవం కాగా బిడ్డకు జన్మనిచ్చిన తల్లి, బిడ్డా క్షేమంగా ఉన్నారు. కు టుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... నూగురు గ్రామానికి చెందిన మురళి భార్య సునిత రెండవ కాన్పు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు.108 లో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నారు. మార్గమధ్యలో పురిటి నొప్పులు రావడంతో 108 ఈఎంటి పి వినోద్‌కుమార్. పైలెట్ నదీర్ భాష సహాయంతో చికిత్స అందించగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా : మారుజోడు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పేదల ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయ నిధి, ఎల్‌ఓసి భరోసా ఇస్తున్నదని జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మర్కాల దేవేందర్ అనారోగ్యకారణంగా బాధపడుతుండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో, వారి ఆదేశానుసారం గురువారం బాధితుడికి రూ.2లక్షల 50వేల విలువైన ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్ర భుత్వం పేదకుటుంబాల ఆరోగ్యానికి భరోసానిస్తూ, సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీల తో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో కార్మెల్ కాన్వెంట్ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి లెక్క వర్షిత్ ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని సాధించాడు. గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ లిజిబెత్ మాట్లాడుతూ జూనియర్ విభాగంలో జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో పాల్గొన్న వర్షిత్ (వేస్ట్ మేనేజ్మెంట్) వ్యర్థ పదార్థాల సద్వినియోగంపై సైన్స్‌ఎగ్జిబిషన్లో ప్రదర్శించాడని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల నుండి హాజరైన వర్షిత్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రతిభను కనబరిచాడని, రాష్ట్రస్థాయిలో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాడని తెలిపారు. ఇదేస్ఫూర్తితో సైన్స్‌ఎగ్జిబిషన్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వర్షిత్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గీతకార్మికులకు కాటమయ్య కిట్లను బీసీ సంక్షేమ, అభివృద్ధి శాఖ జిల్లా అధికారి రవీందర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 684 మంది గీత కార్మికులకు సేఫ్టీ మొక్కులను సరఫరా చేసినట్లు తెలిపారు. గీత కార్మికులు సేఫ్టీ మోకులను సద్వినియోగం చేసుకుని మెరుగైన సేవలందించాలని కోరారు. కొడకండ్ల మండలం రామవరంకు చెందిన బొమ్మగాని అంజయ్య గౌడ్, మేకపోతుల యాకయ్య గౌడ్, లింగాలగణపురం మండల కేంద్రానికి చెందిన బోయిని అశోక్ గౌడ్, బోయిని కృష్ణగౌడ్ ఈ సేఫ్టీ మొక్కులను అందుకున్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నాగపురి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు రాజలింగం గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజలింగం గౌడ్ వెంట ఆయన కుమారుడు, కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ గౌడ్ ఉన్నారు.

కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

అసమానతలు రూపుమాపడానికి కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల టెంపుల్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఇన్చార్జి ఎంఈఓ పి.శోభారాణితో కలిసి అశోక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు శైలజ, రమేష్ రావు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ నర్సయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ శేషగిరిరావు బుచ్చయ్య, ఏ.శ్రీనివాస్, ఎ.దయాకర్‌రెడ్డి, షాహే సుల్తానా, పారిజాత, అశ్రాఫ్ సుల్తానా, ఇమామాలి తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పాలకుర్తి

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా పాలకుర్తిలో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మండలంలోని దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దేవగిరి సూర్య ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గురువారం మండల కేంద్రంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్ప రామ్రె డ్డి, ఉపాధ్యక్షులు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పి.శోభారాణి, పి.కమలాకర్‌రెడ్డి,ఎస్.విజయేందర్, కార్యదర్శులు గా ఎం.శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎండి.షరీఫ్, సిహెచ్.వెంకటాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఈ యాకయ్య ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్.శ్రీనివాస్, మొహరునిస బేగం లను ఎన్నుకున్నారని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు.

ఏఎల్ఎంకు కాలనీవాసుల సన్మానం



నవతెలంగాణ-జనగామ

విద్యుత్ వినియోగ దారులకు నిరంతరంగా సేవలు అందిస్తూ అసిస్టెంట్ లైన్మెన్ (ఏఎల్ఎం)గా ప్రమోషన్ వచ్చిన మాచర్ల కుమారస్వామిని ఆయన సేవలను గుర్తించి బాణాపురం కాలనీవాసులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తన పైఅధికారుల సహాయ సహకారాలతో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. కాలనీలోనే అధిక సంఖ్యలో ఉన్న మహిళలందరూ తనను సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తాటి వసంత, మాట్ల ప్రభాకర్, గంగాపురం సంపత్ గౌడ్ తో పాటు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

పారా సిట్టింగ్ త్రోబాల్ చాంపియన్ షిప్‌కు క్రిష్ణవేణి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని విశ్వనాథపూర్ గ్రామానికి చెందిన మాచర్ల క్రిష్ణవేణి మొదటి ఏషియన్ పారా త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైంది. జాతీయ పారా త్రోబాల్ స్పోర్ట్స్ కేంద్రంలో ఈఏడాది మార్చి 28 నుండి 30 వరకు కంబోడియా ప్రాంతంలో జరిగే క్రీడల్లో పాల్గొననున్నట్లు క్రీడాకారిణి క్రిష్ణవేణి తెలిపింది. ఈమేరకు పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు దాతలు సహకారం అందించాలని కోరారు. ఎన్నికపట్ల గ్రామస్తులు, పలువురు అభినందనలు తెలిపారు.

11 నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లు గ్రామంలో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 13వరకు రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వాగత్ యూత్ గౌరవ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోగుల సారంగపాణి గురువారం అన్నారు. యూత్ అధ్యక్షులు కూన రాజు, కోశాధికారి అన్నెపుఅనిల్‌తో కలిసి మాట్లాడారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ సారథ్యంలో చాగల్లు జెడ్పీహెచ్ఎస్‌లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో గత 16ఏళ్లుగా రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహించి, ఎంతో మంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 50వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 40వేలు, తృతీయ బహుమతిగా రూ. 30 వేలతో పాటుగా జ్ఞాపికను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నెపు ఐలయ్య, రంగు యాకయ్య, సొన్నాయిల సురేష్, బూర్ల కుమార్, కత్తెరశాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ కేంద్రంలో క్రైస్తవుల స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పాస్టర్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురువారం నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షులు పాస్టర్ బాలస్వామి విలేకరులతో మాట్లాడారు. చాలాకాలంగా క్రైస్తవులకు మండలకేంద్రంలో క్రైస్తవులకు స్మశానవాటిక స్థలం లేదన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లగా, సానుకూలంగా స్పందించారని సంఘం నాయకులు తెలిపారు. స్మశాన వాటికకు స్థలం కావాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నామని తెలిపారు. స్థానిక ఎస్సీ బస్తీలో ఉన్న స్మశాన వాటికలోకి ఒక్కోసారి అనుమతించడం లేదని అన్నారు. సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కె. దేవవరం, సంఘ నాయకులు ప్రవీణ్ కుమార్, అబ్రహం బాబు, ఫిలిప్పు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భూసేకరణలో భాగంగా ఆర్అండ్ఆర్ అథారిటీ కింద పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, ఆర్అండ్ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లతో కలిసి వినయ్ కృష్ణారెడ్డి జిల్లాకు సంబంధించిన భూసేకరణలో భాగంగా ఆర్అండ్ఆర్ అథారిటీ కింద పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలోని చర్లతండా, సత్యనారాయణపురం గ్రామాల్లో ఆర్అండ్ఆర్ సెంటర్‌కింద పెండింగ్‌లో ఉన్న భూబముల చదును పనులను వేగవంతం చేసి, వారంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఘనపూర్(స్టేషన్) నియోజకవర్గ పరిధిలోని దేశాయ్‌తండా లో కూలీలకు పెండింగ్ ఉన్న 50 శాతం బిల్లుల టోకెన్ నంబర్‌తో వెంటనే నివేదికను సమర్పించాలని ఆర్డీఓకు సూచించారు. భూసేకరణలో భాగంగా ఆర్అండ్ఆర్ కింద గల భూముల ఆమోదానికి సత్వరమే ప్రతిపాదనలు పంపించాలని, సంబంధిత హక్కు పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సీసీరోడ్స్, తాగునీరు, తదితర మౌలిక వసతుల కల్పనకు భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేసి, టెండర్లకు పిలవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, ఏడీ సర్వేఅండ్‌లాండ్స్ మన్యంకొండ, పీఆర్, ఐబీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

ఈనెల 25, 26, 27, 28 తేదీల్లో సంగారెడ్డిలో జిల్లా కేంద్రంలో నిర్వహించు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలమైనప్పటికీ ప్రజల ఆశించినస్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేయడం లేదన్నారు. విద్య, వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని కార్పొరేట్ శక్తులకు విద్య, వైద్యం మంచి వ్యాపారంగా మారిందన్నారు. దీనిని అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదన్నారు. చదువుకున్న యువతకు అందరికీ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. మహిళల సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. గృహహింస, హత్యలు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.వారి అభివృద్ధికిపాలకులు ప్రయత్నం చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వృత్తిదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటు, దళితులు, గిరిజనులు అభివృద్ధిలో దూరంగా ఉన్నారన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన మాటలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ దోపిడి వర్గాలకోసం పనిచేసే పార్టీలే అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన తెలంగాణ రాష్ట్రంలో బూ ర్జువ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష పార్టీలు బలపడాలని దానికి అనుగుణంగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో చర్చ జరగబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు ఇర్రి అహల్య, జి ల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, పుత్కనూరి ఉపేందర్, నాయకులు కళ్యాణం లింగం, సుధాకర్, కళ్యాణ్, కనకచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధి పనులను సరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి పాలకుర్తి నియోజకవర్గం అధికారులతో అభివృద్ధి పనులపై నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పూర్తయిన అభివృద్ధి పనుల వివరాలతోపాటు పెండింగ్‌లో ఉన్న పనులు, చేయాల్సిన పనులపై సమగ్రంగా నివేదిక అందించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బీటీరోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాలని ఆదేశించారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, గ్రామపంచాయతీభవనాల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు వెంటనే పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీరోడ్లు నిర్మాణ పనులను పరిశీలించాలని తెలిపారు. రోడ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంవహిస్తే చర్యలుతప్పవని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రణాళిక బద్ధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు.

నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లపై ఒత్తిడిపెంచాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 100 శాతం సీసీరోడ్లు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఈ శంకరయ్య, జనగామ ఈఈ శ్రీనివాసరావు, వరంగల్, డిఈలు రామలింగాచారి, శ్రీనివాస్, బాబురావు, పాలకుర్తి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతో హమ్యానాయక్, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావతు సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, రవీందర్ రెడ్డి, సంతోష్, సురేష్, కొడకండ్ల మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, నాయకులు జలగం కుమార్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నలమాస రమేష్‌గౌడ్, గడ్డం యాకసోమయ్య, గోనె మహేందర్‌రెడ్డి, గోనె అశోక్ రెడ్డి, కమ్మగాని నాగన్నగౌడ్, పెనుగొండ రమేష్, కాంట్రాక్టర్ వద్రే వెంకన్న తో పాటు పంచాయతీరాజ్ శాఖ ఏఈలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మండల కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 26లోపు ప్రతి మండలంలోని అన్ని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోగురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మ ఆదర్శ పాఠశాలలపనులు, వసతి గృహాలు, వరద లకు కొట్టుకుపోయిన పెండింగ్ పనులు, తదితరఅంశాలపై ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఈఈలు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల కింద 309 పాఠశాలలను గుర్తించగా, వాటిలో 220 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో గల పెండింగ్ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేసి, పనుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్ పొందాలని, బిల్లుల చెల్లింపు నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.

వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలి

వసతి గృహాలు, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల మౌలిక సదుపాయాల కల్పనకు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, చెత్తచెదారాన్ని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దోమల బెడద లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజూ ఫాగింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులతో ఎంఈఓలు సమావేశాలు నిర్వహించి, సమీక్షించి, దిశానిర్దేశం చేయాలని సూచించారు. వరదల కారణంగా కొట్టుకుపోయిన సీసీరోడ్లు, లైటింగ్ పెండింగ్ పనులను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని, అందుకు సంబంధించిన బిల్లుల రికార్డులను అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్‌ల నిర్మాణానికి యాప్ లో పూర్తి వివరాలతో చిత్రాలను నమోదు చేయాలని, పెండింగ్ టాయిలెట్‌ల నిర్మాణాల ప్రతిపాదనలు పంపించాలని, స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను వంద శాతం సేకరించాలి

ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను సమయానుగుణంగా వంద శాతం సేకరించాలని, పన్నుల సేకరణలో వేగంపెంచాలని, అలాగే వాణిజ్య,వాణిజ్యేతరల వారీగా ట్రాకింగ్‌షీట్ సరైనవిధంగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తూ, నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద బ్యాంక్ లింకేజ్ 81 శాతంగా ఉందని, రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని, స్త్రీనిధి కింద రికవరీలో 67 శాతంగా ఉందని, రాష్ట్రంలో 17వ స్థానంలో ఉందన్నారు. రికవరీలో 120 శాతం కంటే ఎక్కువగా నిర్దేశిత లక్ష్యాల వారీగా ప్రగతి సాధించాలని ఏపీఎంలను ఆదేశించారు. ఈ పథకం అమలును మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్లుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లాలో పాడి, పశు, కోళ్ల పెంపకం వంటి గ్రౌండింగ్ ను వంద శాతం పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి మండలంలో బ్రిక్‌తయారీ యూనిట్‌ల ఏర్పాటుకు సంబంధిత అధికారుల శిక్షణకు పంపించాలని, నీటి సంరక్షణలో భాగంగా జాతీయ నీటి పురస్కారాల నామినేషన్‌లకు ఉత్తమ గ్రామపంచాయతీల వారీగా స్పష్టమైన, మంచి చిత్రాలను పంపించాలని తెలిపారు.అంతకుముందు ఈ అంశాలపై సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, డీఆర్డీఓ వసంత, డీఈఓ రమేష్, డీపీఓ స్వరూప, సీపీఓ పాపయ్య, ఎస్సీఎం కో-ఆర్డినేటర్ కరుణాకర్, సంక్షేమ శాఖఅధికారులు రవీందర్,విక్రమ్,డీఈఈలు,ఏఈఈలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

తాటికొండ బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి వెళ్లే ప్రధాన బీటీ రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారైందని, తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తాటికొండ గ్రామంలో పార్టీ గ్రామశాఖ సమావేశం గ్రామ కమిటీ సభ్యులు ఉమ్మగోని రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు, మండల కార్యదర్శి మునిగెల రమేష్‌తో కలిసి మాట్లాడారు. జాతీయ రహదారి నుండి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో స్థానిక సమస్యలు పేరుకుపోయాయని వాపోయారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారాయని అన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, అర్హులైన పేదలందరికివ్వాలని డిమాండ్‌చేశారు.

ఈ సమావేశంలో గ్రామకార్యదర్శి సిద్దుల సుదర్శన్, పార్టీ సభ్యులు మారపాక మధు, వైట్ల బిక్షపతి, తూర్పాటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-జనగామ

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.మహేష్‌గౌడ్ అన్నారు. జనవరి 1 నుండి జనవరి 31, 2025 వరకు జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలలో భాగంగా గురువారం జనగామ ఆర్‌టిసి డిపోలో 'మెయింటెనెన్స్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడరాదనీ, తాగి వాహనాన్ని నడపకూడదు అన్నారు. డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. అధిక వేగంవద్దని, ఎప్పటికప్పుడు వాహనా కండిషన్ని కండిషన్ను చూసుకోవాలన్నారు. అదేవిధంగా వెహికల్‌కి ఉన్న సమస్యలను గుర్తించి అవసరమైన మెయింటెనెన్సు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) జి.రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు కూడా తగిన జాగ్రత్తలు పాటించినట్లయితే ప్రమాదాలు జరగవని సూచించారు. మంచి అటెండన్స్, మంచి పెర్ఫార్మన్స్ కలిగిన మెకానిక్ ని శ్రామిక్ ని గుర్తించి ఉత్తమ మెకానిక్‌గా ఎం.ప్రభాకర్, ఎం.అజ్మత్‌బేగ్‌లను ఉత్తమ శ్రామిక్‌లను సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ (మెక్) కె.రవీందర్, ఆఫీస్ సూపరింటెండెంట్, వై.యాదమణిరావు, అకౌంటెంట్ జి.హరిలాల్, ఎస్ఎంఎం.సమ్మయ్య, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు,సెక్యూరిటీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంకు రైతుల కృతజ్ఞతలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘనపూర్ రిజర్వాయర్ ప్రధాన కాలువ ద్వారా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాగునీటి విడుదల చేయగా, ఎల్1 కాలువతో దిగువనున్న గ్రామాలకు సాగునీరు వెళుతుంది. ఈమేరకు గురువారం రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు, నాయకులు బెలిదే వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని తానేధార్‌పల్లి, విశ్వనాథపురం, జఫర్‌గడ్ మండలం తీగారం గ్రామాల రైతులకు సాగునీరు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కుమారస్వామి, దుంపల పద్మారెడ్డి, సురేష్,నాయకులుఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కొడకండ్ల

రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి జనవరి 31 వరకు రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమంలో భాగంగా గురువారం బస్టాండ్ చౌరస్తా వద్ద స్థానిక ఎస్ఐ చింత రాజు హెల్మెట్ ధరించని వాహనదా రులకు కౌన్సిలింగ్ నిర్వహించి హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే అనర్థాల గురించిప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముళ్ల చెట్లతో కప్పిఉన్న కాలువలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

దేవాదుల ప్రాజెక్టు ద్వారా అశ్వరావు పెల్లి కుడికాలువ కింద మండలంలోని నాగారం నెల్లుట్ల పటేల్ గూడెం నవాబుపేట లింగాల గణపురం మాణిక్యపురం గ్రామాల్లోని చెరువులు కుంటలు నింపేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుడికాలువకు గోదావరి జలాలను బుధవారం విడుదల చేశారు. మండలంలోని నెల్లుట్ల లింగాల గణపురం పటేల్ గూడెం నవాబుపేట గ్రామాలకు వెళ్లే ఉపకాలువలు ముండ్ల చెట్లు చెత్తాచెదారంతో నిండిపోయిన పరిస్థితి నెలకొంది. నీళ్లు విడుదల చేశారు సరే ఈ కాలువల గుండా నీరు ఎలా ప్రవహిస్తుందని ప్రజలు రైతులు చర్చించుకుంటున్నారు. కాలువలను మరమ్మతులు చేయడం వల్ల ప్రయోజనం ఏముందని పలువురు ప్రశ్నిస్తున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే చెరువులు నిండేది కష్టమే అని చర్చించుకుంటున్నారు ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కాలువల మరమతు పనులు పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్
శుక్రవారం జనవరి 10, 2024
www.navatelangana.com

'ఆరోగ్య' అమలులో అగ్రస్థానంలో ఉండాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ జి మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లా అగ్రభాగాన ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ కోరారు. గురువారం ఐడిఓసిలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలలో జరిగే ఆశా మీటింగ్‌లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్య



క్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీపై అవగాహన కల్పించాలన్నారు. దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని, ముఖ్యంగా మొదటిసారి గర్భం దాల్చిన స్త్రీల ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివేరి వల్ల కలిగే లాభాలపై అవగాహన కలిపించా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని పేర్కొన్నారు. ఎన్‌సిడిఎప్రోగ్రాంలో భాగంగా అందరినీ ఫాలోఅప్ చేసి మందులు వాడేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి తెమడ పరీక్ష చేయించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే వ్యక్తులకు పూర్తి చికిత్సను అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమీలరావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, మంగమ్మ, నీలోహన, గీత, కేవి రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీరు అందించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మరిపెడలోని పలు గురుకలాల్లో తనిఖీ

నవతెలంగాణ-మరిపెడ

గురుకులాల పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీరు అందించాలని, కామన్ డైట్ ప్రకారంగా భోజనం అందించి హాస్టల్లో శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, (బారులు) మహాత్మ



జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ (బాలికలు)లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టోర్ రూమ్, కిచెన్ గది, టాయిలెట్స్, క్లాస్ రూమ్స్ స్టడీ రూమ్స్ పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు అక్కడ ఉన్న వసతులు అసౌకర్యంగా ఉన్నాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆదేశించారు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని, రాత్రి సమయాలలో విద్యుత్ అంతరాయం రాకుండా చూడాలన్నారు. కష్టపడి చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు.

ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ని వెంటనే అందించాలని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ అబ్దుల్‌అజీజ్, శివప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం డోర్నకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలమాన పట్టిక దినచర్యల పుస్తకాలను మహిళా కమిటీ ఆధ్వర్యంలో యుటీఎఫ్ మహిళా ఉపాధ్యక్షురాలు గ్రేస్సమ్మ, జిల్లా కార్యదర్శి వివేక్



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైరైన ఉద్యోగుల పట్ల పక్షపాత ధోరణిని అవలంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటానంటూ మహబూబ్ నగర్ జిల్లాలో సాధిక్ అనే ఏఎస్ఐ తమ ఆవేదనను వెలుబుచ్చిన తీరు రిటైర్డ్ ఉద్యోగుల మానసికస్థితి ఎలా ఉందో ప్రభుత్వం ఒక్క సారి ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవతా దక్పథంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని కోరారు. లేకుంటే టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ట్రెజరీ కార్యాలయం ముందు ధర్నా చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా నాయకులు సాహెబ్ అలీ, శంకర్ మహిళా ఉపాధ్యాయులు కపాకాంత, అమీన, అనిత సమిత, వసంతరాణి, దమయంతి, శేషుకుమారి, శ్యామల, మాలతీ, కమల పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రమత్తంగా ఉండాలి

అదనపుఎస్సై గండ్ర సంతోష్ కుమార్

నవతెలంగాణ-మరిపెడ

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు చేసుకో కూడదని మరిపెడ అదనపు ఎస్సై గండ్ర సంతోష్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం మరిపెడ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. సోషల్ మీడియాకు సంబంధించిన ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్



వాడకంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫోటోలు అప్‌లోడ్ చేసినట్లయితే వాటిని మార్ఫింగ్ చేసి డబ్బుల కోసం సైబర్ నేరగాళ్లు బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉన్నదని వివిధ ఉదాహరణలతో వివరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బ్యాంకు ఎకౌంట్ నెంబర్ గానీ, ఓటీపిలు గానీ ఫోన్‌లో ఎవరికీ చెప్పరాదని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఏఎస్ఐ హనుమంతు, హెడ్ కానిస్టేబుల్ వీర్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బోడగుట్టలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్టతండా ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యా



ర్థినుల తల్లులకు, విద్యార్థినులకు వేరువేరుగా నిర్వహించిన ఈ పోటీలు అలరించాయి. రంగురంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణం ఆకట్టుకుంది. తల్లులు, పిల్లలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టిపడేలా వేసిన ముగ్గులు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయులు గనె యాదగిరి, గనె పవన, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

-ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ

నవతెలంగాణ-మరిపెడ



ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాల్లో ప్రవేశం కోసం 5వ తరగతి కామన్ ఎంట్రెన్స్ పరీక్షల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు లు చేసుకోవాలని నరసింహులపేట సోషల్ వెల్ఫేర్(బాలికల)గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఆమెడ అరుణ శ్రీ తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీ వరకు సంబంధిత సర్టిఫికెట్లతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలు, సైనిక్ స్కూల్, ఫైన ఆర్ట్స్ స్కూలు, ఆరవ తరగతి కోసం 2025-2026 విద్యా సంవత్సరం కు ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలు ఉన్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 తేదీన, 23 తేదీలలో పరీక్షలు ఉంటాయని తెలిపారు.

సిటిజన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీసుల సేవలు పొందుతున్న ప్రజలు తమ అభిప్రాయం తెలపాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ కోరారు. గురువారం మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం సేకరణకు సంబంధించిన సిటిజన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను



సేకరిస్తున్నామని, ఆవిష్కరణ జరిగిన పోస్టర్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లింక్‌ను ఓపెన్ చేసి అందులో తెలిపిన విధంగా ఫిర్యాదులు,ఎఫ్.ఐ.ఆర్,ఈ-చలాన్ (ట్రాఫిక్ ఉల్లాంఘనలు), పాస్‌పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.ప్రజల అభిప్రాయాలు తమకు ఎంతో విలువైనవని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,ఎస్. బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్.ఐ భాస్కర్, సోములు, సిబ్బంది శ్రీధర్, ఉపేందర్ పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

టీచర్‌తో విద్యార్థి కాళ్ల మొక్కించిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ గతేడాది ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో-ప్రకారం చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో చిత్తశుద్ధితో అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించిన కేవీపీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు దళితులకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, దళిత వాడల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు అరకొరగా ఉన్న శ్మశానవాటికలు కూడా ఆక్రమణకు గురయ్యాయని, జీవో నెంబర్ 1235 ప్రకారం దళిత వాడకు రెండు ఎకరాల భూమి స్మశాన స్థలం కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అమలు కాక ఉన్నచోట ఆక్రమణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత నిరుద్యోగులకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులను ఎంపిక చేసి రూ.12లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో



పారదర్శకత పాటించాలన్నారు. మతోన్మాత మనువాదులు స్వామిమాల ముసుగులో ప్రభుత్వ ఉపాధ్యాయుడితో విద్యార్థి కాళ్లు మొక్కించడం కూడా హిందూ ధర్మం కిందికి వస్తుందా అని ప్రశ్నించారు. తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కే రాములపై దౌర్జన్యం చేసిన విహెచ్పి,ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ కార్యకర్తలను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమనువాదుల దాడులకు అడ్డుకట్ట వేయాలన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, పట్టణ అధ్యక్షకార్యదర్శులు చీపిరి యాకయ్య, మందుల మహేందర్, పట్టణ నాయకులు పులిపాక నాగరాజు, మాజీ సర్పంచ్ గద్దపాటి సంతోష్, చేపూరి గణేష్ మచ్చ వెంకన్న పూల, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాశ్

నవతెలంగాణ-మహబూబాబాద్

యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఆ మార్గదర్శకాలు ఫెడరలిజానికి ముప్పు అని యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందన్నారు. వెంటనే యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో



ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్,కాలేజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్, కార్తీక్, సభ్యులు గోపిచంద్, వరుణ్‌సందేశ్, వంశి, ధనుష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల బలోపేతం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని, ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోపరేటివ్ సొసైటీల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మధ్య పరిశ్రమ, గీతా పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధం వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ల, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలు తోపాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్య పరుస్తుందని అన్నారు.జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల అభివద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనునున్నట్లు తెలిపారు.



సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటీలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లి లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి, డిసిడిసి కన్వీనర్, డిసిఓ ఎస్.వెంకటేశ్వర్లు, డిఏఓ విజయ నిర్మల, జడ్పీ సీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-కురవి

రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలోని సుందరయ్యభవన్‌లో గురువారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగింది. అనంతరం మూడ్ శోభన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ధరణి వల్ల 14లక్షల మంది రైతులు రెవెన్యూ తప్పుల మూలంగా పాస్‌పుస్తకాలు పొందలేకపోయారని అన్నారు. సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్‌లలో ఎక్కడా పేర్కొనలేదన్నారు.రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలుదారులు, మరో 6లక్షల మంది సాగుదారులు పట్టాదారులు లేకుండా సాగుచేస్తున్నారని, వీరికి సాగు హక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా వర్తిస్తాయని అన్నారు. భూయజమానులతోపాటు, సాగుదారులకు హక్కులు కల్పించాలి. తహశీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్, సిసిఎల్ఏ కార్యాలయాల వద్ద గతంలో జరిగిన లోపాలను సరిచేసే విధంగా మెమోరాండాలు ఇవ్వాలని అన్నారు. ట్రిబ్యూనల్ ఏర్పాటు, గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని



సాగుభూములను, సాగేతరభూములను విడివిడిగా రిజిష్టరు తయారు చేయాలని డిమాండ్ చేశారు. యాసింగి పంటలకు రుణాలివ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం కౌలు రైతులకు ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు అమ్మిన ధాన్యం బకాయిలు రూ.658 కోట్లు, బోనస్ రూ.423 కోట్లు విడుదల చేయాలని, ప్రయివేట్ వారికి అమ్మిన ధాన్యంకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, బొబ్బ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు నబూరు మధు, మార్తినేని పాపారావు, బడవత్ బుజ్జి, కొత్త వెంకట్‌రెడ్డి, పి పుల్లయ్య, జలంధర్, రమేష్, జక్కుల మల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు పోరాటాలు

-ఇంటింటి సర్వేలోని సమస్యలపై సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి పేదలు, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతిలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇటీవల ఇంటింటి సర్వే చేపట్టారు. సర్వేలో బృందం దృష్టికి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు, ఎంపీడీఓకార్యాలయాల ఎదుట గురువారం భారీ ప్రదర్శన, ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కాని పూర్తి స్థాయిలో గ్యాస్, విద్యుత్ సబ్సిడీలు, రైతులకు పూర్తిగా రుణాలు మాఫీ కాకపోవడం, క్షేత్రస్థాయిలో అమలు కాలేక పోవడంతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్లుగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందని నిరుపేద లు లక్షలలో ఉన్నారని చెప్పారు. దశాబ్దాల కాలంగా రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజల కష్టాలను తీర్చడానికి



చెక్‌డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా భూమి లేని పేదలకు సంవత్సరానికి రూ.12వేల రూపాయలు అందజేయాలని, ముత్తితండా, దాక్యతండాల్లో అసంపూర్తిగా ఉన్న బిటి రోడ్డును నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రవీందర్, ఎంపిడివో మంగమ్మలకు అందజేశారు. ముందుగా సీపీఐ(ఎం) కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా అయా కార్యాలయాల వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.పి వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, నాగమణి, బి.లోకేశ్వరావు, ఎస్.కె మౌలానా, జె.సత్యం, కై.బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు నియమాలు పాటించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం సాయి చరణ్ అన్నారు. గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్‌టీయూ కాలేజ్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సాయిచరణ్ మాట్లా డుతూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటిం చడం,



జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయకుండ ఉండడం, రోడ్డు ప్రమాదాల నివారణకు ఉపయోగ పడతాయన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, వాహనదారులకు సేఫ్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం మంచిదని,శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'శ్రీనివాస్' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బొమ్మెరబోయిన సోమన్న (40) అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ హాజరై సోమన్న భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని



వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, బోదెపల్లి సందీప్, బెల్లంకొండ సాగర్, గద్దల సుధాకర్, చింత భాస్కర్, బాను, సాయి, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశోజు సోమచారీ ఉన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

సీనియర్ ఇంజనీర్ నితీష్‌కుమార్‌కు పాలకమండలి విజ్ఞప్తి

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో రైల్వే ట్రాక్ వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి పాలకమండలి కోరారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని రైల్వే పరిధిలో గల సమస్యలను పరిష్కరించాలని పాలక మండలి సభ్యులు ఇటీవల జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన



నాయక్‌ను మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి , వైస్ చైర్మన్ వెంకన్న కోరగా వారి ఆదేశాల మేరకు స్పందించి గురువారం మహబూబాబాద్‌కు వచ్చిన కాజీపేట రైల్వే సీనియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సతీష్‌కుమార్‌కు మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న వివరించారు. పట్టణంలో లక్షకు పైగా జనాభా పెరిగిన కారణంగా పట్టణంలోని డ్రైనేజి నీరు కొత్త బజారు నుండి పాత బజారుకు వెళ్లే వర్షాకాలంలో వరద నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా జిల్లా కేంద్ర గ్రంథాలయం పక్కన రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్‌కి దిగువన ఉన్న డ్రైనేజీ కల్వర్టు వెడల్పు చేయాలని కోరారు. సిగ్నల్ కాలనీ సమీపంలో రైల్వేట్రాక్ దిగువన ప్రస్తుతం ఉన్న కల్వర్టు వెడల్పు చేయాలని సూచించారు. బంధం చెరువు అవుట్‌లెట్ వద్ద రైల్వే ట్రాక్‌కు, పక్కనే ఉన్న రహదారికి ఎలాంటి ఆటంకం కలగకుండా రైల్వే ట్రాక్ వెంట వరద నీటి కాలువను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే గేటు వేసినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దష్ట్యా సిగ్నల్ కాలనీ సమీపంలో గల అండర్ బ్రిడ్జ్, హైమా గార్డెన్స్ వైపు గల అండర్ బ్రిడ్జ్‌లను వాహనాలు వెళ్లేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్వోబి వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున సిగ్నల్ కాలనీ సమీపంలో ఇప్పటికే మంజూరైన కొత్త ఆర్వోబి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేసి భారీ వాహనాలకు ఇబ్బంది లేకుండా చేయగలరని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డియి ఉపేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్లు బోనగిరి గోపిరత్నం గంగాధర్, డౌలాగర్ స్వాతి శంకర్, మార్నేని రఘు, కర్పూరపు గోపి, రైల్వే అధికారులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసంద్రం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్‌హై స్కూల్ ఆవరణలో మోడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహి స్తున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి అన్నారు. గురువారం కే సముద్రం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి తండ్రి వేం చెన్నాకష్టారెడ్డి, అన్నయ్య వేం పురుషోత్తంరెడ్డి మెమోరియల్ టోర్నీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ



క్రీడాస్థలం సందర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ నాలుగు కబడ్డీ కోర్టులను నిర్వహణ, ఈనెల 11, 12, 13వ తేదీలలో రాష్ట్రంలోని 33జిల్లాల నుండి 17ఏండ్ల బాలబాలికలు క్రీడా జట్లు, పురుషులు ,స్త్రీలు క్రీడా జట్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, పిసిసి సభ్యులు దస్రు నాయక్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బండారు వెంకన్న హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, మార్కెట్ డైరెక్టర్ కోట్టం రాము, అయుబ్‌ఖాన్, ప్రవీణ్, మూల భూలోకరెడ్డి, ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ వెంకన్న తదితరులు సందర్శించారు

తొర్రూరు ఎంపీడీవో సస్పెండ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంకు చెందిన, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నర్సింగారావును సస్పెండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ నిధులను తప్పుడు పత్రాలు సష్టించి అక్రమంగా తన సొంత ఖాతాలోకి మళ్లించుకొని అవినీతి చేయడానికి ప్రయత్నించిన ఎంపీడీవో నర్సింగరావును బాధ్యతలు నుండి తొలగిస్తూ తొర్రూర్ ఎంపీడీవోగా పెద్ద వంగర మండలం ఎంపీడీవో వేణుమాధవ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా అంగోతు సుగుణ

నవతెలంగాణ-మహదేవపూర్



కాటారం మండలం మాజీ జెడ్పీటీసీ అంగోత్ సుగుణ ప్రస్తుతం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న సుగుణను రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. గురువారం ఆమె మాట్లాడుతూ... తన నియామ కానికి సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్, పలిమెల మండల కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకులు, మహిళా విభాగ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ తాడ్వాయి మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి



బీజేపీ మండల శాఖ నూతన అధ్యక్షుడిగా మండలంలోని మేడారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్‌ను బీజేపీ రాష్ట్ర అధిష్టానం ఎన్నుకుంది. లక్ష్మణ్ గౌడ్ గతంలో బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తనను గుర్తించి బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులకు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి లక్ష్మణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వచ్చే వరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, ఉపాధ్యక్షులు కృష్ణకరరావు, మాజీ మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు, నాయకులు సురేందర్, హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆలకుంట చిన్న, సుభాష్, శ్రీనివాస్, సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డులను డీపీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని గ్రామపంచాయతీ, సూరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు గురువారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం సూరారం గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల సందర్శించి విద్యార్థులకు, 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు విద్యా బోధనలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు అవగాహన కల్పించి, వచ్చే విద్యా సంవత్సరం పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, కారోబార్ వంగల రాజమౌళి, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఆస్తి కోసం కట్టుకున్న భార్యతోపాటు కన్న కొడుకులే తండ్రిని అంతమొందించడానికి హత్యాయత్నం చేసిన నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు చిట్యాల సీఐ మల్లేష్, ఎస్సై అశోక్ తెలిపారు. మండలంలోని బంగ్లాపల్లె గ్రామానికి చెందిన శాపారపు శ్రీనివాస్‌కు ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. బతుకుదెరువు కోసం పది సంవత్సరాలు దుబాయ్‌లో గడిపి ఇటీవల తన స్వగ్రామానికి వచ్చాడు. శ్రీనివాస్‌కు భార్య కల్యాణి, భరత్,హర్షిత్, బన్ని ముగ్గురు కొడుకులు ఉన్నారు. భార్యభర్తల మధ్యన వచ్చిన మనస్పర్థల కారణంగా శ్రీనివాస్ తన తల్లిదండ్రుల వద్ద, భార్య కొడుకులతో కలిసి వేరువేరుగా ఉంటున్నారు. శ్రీనివాస్‌కు ఉన్న ఆరెకరాల భూమిని తమ పేరున రిజిస్ట్రేషన్ చేయాలని భార్యతోపాటు కొడుకులు ఇబ్బందులకు గురి చేశారు. పలు మార్లు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. చేసిన అప్పులు తీరాకే ఆస్తుల పంపకం చేస్తానని శ్రీనివాస్ చెప్పాగా కక్ష్య పెంచుకుని అతడిని చంపి ఆస్తి దక్కించుకోవాలనే పథకం పన్నారు. బుధవారం శ్రీనివాస్‌ను అతడి భార్య కల్యాణి, కొడుకులు భరత్, హర్షిత్ కలిసి మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కత్తితో అతడిపై దాడి చేసి మెడ కోసే ప్రయత్నం చేయగా తీవ్ర రక్త స్రావం అయింది. ఇంట్లో నుండి తప్పించుకొని కేకలు వేస్తూ బయటకు వచ్చాడు. చుట్టుపక్కల వారు గమనించి శ్రీనివాస్‌ను రక్షించే ప్రయత్నం చేయగా నిందితులు పారిపోయారు. శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆస్తి కాజేయాలని పథకం ప్రకారం హత్య యత్నం చేసిన భార్య కల్యాణి, కొడుకులు భరత్, హర్షిత్ లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థులకు బుక్కులు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల



సినిగేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ జన్మ దినం సందర్భంగా గురువారం చిట్యాల మండల కేంద్రంలో మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్‌బుక్స్ పెన్నులు అందజేశారు. మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంఓలో జన్మించి సినీ గేయ రచయితగా రాణిస్తున్న మిట్టపల్లి సురేందర్ విద్యార్థులకు, నిరుద్యో గులకు, రైతులకు, ఉపయోగకరమైన ఎన్నో గీతాలు రచించి ప్రజల్ని మేల్కొ ల్పే విధంగా గేయ రచన చేశారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో గీతాలు రచించి అవార్డులు పొంది భూపాలపల్లి జిల్లాకు పేరు ప్రాఖ్యతలు తీసుకురా వాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీరా మ్ రఘుపతి, గుంటూరుపల్లి మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, ప్రముఖ జానపద కళాకారుల గోల్కొండ బుచ్చన్న, జన్నె యుగేందర్, పుల్యా ల నరేష్, మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు మాసు రమేష్, పుల్ల అశోక్, సంజయ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

యూత్ క్రికెట్ టీంకు టీ-షర్ట్స్ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహాముత్తారం మండలంలో మంత్రి శ్రీధర్ బాబు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు ఆదేశాల మేరకు యూత్ క్రికెట్ టీంకు గురువారం సుధాటి సుగునాకర్‌రావు రూ.5000 విలువగల టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్య క్రమంలో మహాముత్తారం ఉపసర్పంచ్ మధు, కాంగ్రెస్ నాయకులు క్రీడాకా రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ కమిటీ ఎన్నిక

- వెంకట్రావుపల్లి అధ్యక్షుడిగా లిసముద్రాల మొండయ్య

నవతెలంగాణ-టేకుమట్ల

బీఆర్ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి గ్రామ నూతన కమిటీ, యూత్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామశాఖశాఖ అధ్యక్షుడిగా సముద్రాల మొండయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల శంకర్, ఉపాధ్యక్షులుగా కుక్కల తిరుపతి, అనవేన రవి, సంయుక్త కార్యదర్శిగా విరవేణ పాపయ్య, నేరెళ్ల సదానందం, కోశాధికారిగా మేడిపల్లి సదానందం, సహాయ కార్యదర్శిగా జోడు ముండయ్య, అరుట్ల సంపత్, ప్రచార కార్యదర్శిగా బచ్చుల రమేష్‌ముఖ్య, సలహాదారుగా విరవేణ సాంబయ్య, బచ్చుల స్వామి, డ్యాగరి గట్టయ్య, కుక్కల చంద్రమౌళి, అనవేన రమేష్‌ను ఎన్నుకున్నారు. యూత్ కమిటీ గ్రామ అధ్యక్షుడిగా ఉడుత దేవేందర్, ఉపాధ్యక్షులుగా మేడిపల్లి మురళి, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు సురేష్‌ను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులు రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్‌కు నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపింది. మాజీ ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, పోతనవేన ఐలయ్య, మారం లింగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

గిరి వికాస బోర్లు ఏర్పాటు చేయాలి

పీసా గ్రామసభలో గిరిజనుల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రెవెన్యూ అటవీ పరిధిలోని సాగు భూముల్లో అధికారులు జాయింట్ సర్వే చేపట్టి అట్టి భూములకు పట్టాలు కల్పించాలని ఆ భూముల్లో గిరి వికాస బోర్ల సదుపాయం కల్పించాలని మం డలంలోని అల్లవారి గణపురం గ్రామపంచాయతీ ఎల్మెట్టిపల్లి గ్రామంలో గురువారం గిరిజనులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో పిసా కోఆర్డినేటర్ డాక్టర్ కొమరం ప్రభాకర్ పాల్గొని గిరిజన రైతుల ఉద్దేశించి మాట్లాడారు. భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం గ్రామ సభలకే పూర్తి అధికారాలు ఉన్నాయన్నారు. పిసా చట్టం ద్వారా అప్పగించిన 29శాఖలకు చెందిన విధులు కార్యకలాపాల అమలు గ్రామ సభలకే ఉంద న్నారు. అనంతరం 12 రకాల ఏజెండా అంశాలను ప్రతిపాదించి చర్చించి తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ప్రేమలత, ఎఫ్బి ఓ అహ్మద్ బాషా, వీఆర్ఏ శంకర్, పంచాయతీ కార్యదర్శి వినోద్, పీసా ఉపాధ్యాక్ష కార్య దర్శి, చెరుకుల విజయ్‌కుమార్, తుమ్మ నవనీతారావు, నరసింహులు సుమారు 200 మంది పైగా పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలి : చర్చి పాస్టర్లు

నవతెలంగాణ-మహదేవపూర్

తమ సమస్యలు పరిష్కరించాలని చర్చి పాస్టర్లు కోరారు. గురువారం జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ వారు మర్యాద పూర్వకంగా కలిసి పాస్టర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నూతన చర్చిలు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. బోమ్మాపూర్‌లో మందిరం చిన్న కాళేశ్వరం కెనాల్ మార్కింగ్‌లో ఉన్నదని, తగిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ పాస్టర్ డేవిడ్ మార్క్, పాస్టర్లు అబ్రహం, ఆదాము, జీవరత్నం, బన్సిలాల్, ప్రకాష్, రవి, దానియేలు, గట్టయ్య, చందు, జాషువా, కాంగ్రెస్ పార్టీ నా యకులు ప్రభుదాస్ పాల్గొన్నారు.

షేక్ ఫాతిమా జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



షేక్ ఫాతిమా జయంతి సందర్భంగా గురువారం మహదేవ్‌పూర్ మండలం లో తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ముజాహిద్ ఖాన్ ఆధ్వర్యంలో షేక్ ఫాతిమా(తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు) జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యండీ అమీన్. మండల ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, కోశాధికారి ఖమర్ పాషా, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధికార ప్రతినిధి అయుబొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మస్జిద్ కమిటీ అధ్యక్షుడు గయాస్ ఖాన్, ఉపాధ్యక్షులు సలాఉద్దీన్, ఉర్దూ మీడియం ప్రధాన ఉపాధ్యాయురాలు షెరావత్, అస్మ ఆంజుం, రషీద బేగం, యాస్మిన్ సుల్తానా, జెడ్పిఎస్ఎస్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,బ ందం.. మైనార్టీ సోదరులు అజ్మత్,అక్తర్ బేగ్,ఆస్రార్ ఖురేషి, రఫీఉద్దీన్, సులేమాన్, సాజిద్ అలి పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలో నిర్వహించిన మహదేవపూర్ ప్రీమియర్ లీగ్ ఆర్ఎస్ హిట్టర్స్ క్రీడాకారుల జట్టుకు టీ షర్ట్స్‌ను గురువారం దాత కుదురుపల్లి యాదవ సంఘం అధ్యక్షులు మారవేని రాజయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం శేఖర్, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

1000 గొంతుకలు-లక్ష డప్పుల మోత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న రాఘవపురం గ్రామంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పీ అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో 1000 గొంతుకలు-లక్ష డప్పుల మోత కళాకారుల యాత్ర మొదలై టేకుమట్ల మండల కేంద్రానికి గురువారం చేరుకుంది. టేకుమట్ల మండల కేంద్రంలో భారీగా మాదిగ మాదిగ ఉప కులాలు డప్పు కళాకారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కళాకారుల యాత్రను స్వాగతించారు. ఫిబ్రవరి 7న జిల్లా కేంద్రంలో అందరూ భారీ ఎత్తున హైదరాబాద్‌కి తరలి వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగల బాబు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్, టేకుమట్ల ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు రామచందర్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కేల్ ఉత్సవ్ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం ఏబీవీపీ ఆధ్వ ర్యంలో ప్రారంభించిన కేల్ ఉత్సవ్ క్రీడోత్సవాలు గురువారంతో ముగిశాయి. బాలికల ఓవర్ ఆల్ చాంపియన్‌గా టీజీడబ్ల్యూఆర్ఎస్ చిట్యాల పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఎస్సై శ్రావణ్‌కుమార్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్య వ్యవహారాల ఇన్‌చార్జి బుర్ర సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పట్ల శ్రద్ధ వహించాలని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి పాఠశాలలకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదారులకు దూరంగా ఉండాలని అన్నారు. బుర్ర సదయ్య మాట్లాడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ ఇన్చార్జి వేల్పుల రాజ్‌కుమార్, నగర కార్యదర్శి బుర్ర అభిజ్ఞగౌడ్, బుర్ర అవినాష్‌గౌడ్, బండ అచ్యుత్, గుర్రపు కృష్ణ, శశివర్ధన్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు సాధన స్కూల్ విద్యార్థిని

నవతెలంగాణ - ములుగు



జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ మనక్‌లో న్యాచురల్ ఫామింగ్ విభాగంలో సీనియర్ విభాగంలో ములుగు జిల్లా సాధన హై స్కూల్ విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న ఎంపికైందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని గురువారం తెలిపారు. డిసెంబర్ 11,12 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపికై ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్‌నగర్ జడ్చర్లలో నిర్వహించిన జాతీయస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. లక్ష్మీ ప్రసన్నని ప్రోత్సహించిన గైడ్ టీచర్ బండారు ప్రణీత్, కరెస్పాండెంట్ దుగ్గిరెడ్డి సురేందర్ రెడ్డిని అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలిపారు. పాండిచ్చేరిలో నిర్వహించబడే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి ప్రాజెక్టును డెవలప్ చేసుకుని సంసిద్ధులుగా ఉండాలని వారు అన్నారు. ఈనెల 19 నుండి పాండిచ్చేరిలో నిర్వహించబడే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

రైతు రుణమాఫీ పూర్తి చేయాలి

- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డిని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధనా సం దర్శన కార్యక్రమంలో భాగంగా సాంబశివరెడ్డి కోదండరెడ్డితో భేటీ అయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసు కువెళ్లారు. రైతు రుణమాఫీ పూర్తికాక రైతాంగం అనేక ఆర్థిక, కష్ట, నష్టాలను ఎదుర్కొంటుందని అన్నారు. చివరి విడత నిధులు వెంటనే విడుదల చేయా లని కోరారు. ఏటూరునాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటు చేసి సుగంధ పారి శ్రామిక వాడని అభివృద్ధి చేయాలని కోరారు. త్వరలో ములుగు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలలో పర్యటనకు రావాలని రైతు కమిషన్ చైర్మన్, సభ్యులను కోరారు. అనంతరం కోదండ రెడ్డికి సుగంధ ద్రవ్యాలను బహుకరించారు. అనంతరం తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని కలిసి గోవిందరావుపేట తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ప్రాసెసింగ్ ప్లాంటు సం ద ర్శనకు రావాలని, వరి విత్తన ఉత్పత్తి విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ అగ్రీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చి పులుసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఇనిస్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పండుగల ముందు అకస్మాత్తుగా కనిపించే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఆతరువాత జాడ ఉండదని, అతనిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఫుడ్ ఇన్పెక్టర్ కార్యాలయానికి ఆహార భద్రత సమస్యలపై దరఖాస్తు చేయడానికి వెళ్లారు. ఈ క్రమంలో ఆహార భద్రత కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో డోర్ వేసి ఉన్న కార్యాలానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అసలు ఫుడ్ ఇన్పెక్టర్ ఉన్నాడా లేడా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. జిల్లాలో ఎన్నో హెూటల్స్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని అన్నారు. వాటిని పర్యవేక్షించడంలో ఆహార భద్రత అధికారులు నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. కనీస ప్రమాణాలు పాటించని హెూటల్లు భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయని, వాటిని పట్టించుకోకపోవడరితో అనుమానాలు వస్తున్నాయన్నారు. ఉదయం పదకొండు గంటల వరకు కార్యాలయాన్ని ప్రారంభించకపోవడం దారుణమన్నారు. తక్షణమే అతనిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు బంద్ సుజాత జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్ర సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి విజయ చందర్ రెడ్డి,
- మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్

నవతెలంగాణ- ములుగు



రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి విజయచందర్‌రెడ్డి, మహబూబాద్ పార్ల మెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో గురువారం మీడియా సమా వేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ గత నాలు గు నెలల నుండి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి, క్రియాశీల సభ్యత్వాల, బూత్ అధ్యక్షులను, ములుగు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ములుగు మండల అధ్యక్షులుగా రాయించు నాగరాజు, వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా పైడాకుల మల్లేష్, గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా మార్క సతీష్, ఎటునాగారం మండల అధ్యక్షులుగా వినుకోలు చక్రవర్తి, తాడ్వాయి మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి లక్ష్మణ్, మంగపేట మండల అధ్యక్షులుగా రావుల జానకి రావు, కన్నాయి గూడెం మండల అధ్యక్షులుగా దుర్గం సమ్మక్క, కొత్తగూడ మండల అధ్యక్షులుగా యాదగిరి మురళి, గంగారం మండల అధ్యక్షులుగా స్వర్ణ పక్క నరేందర్‌ను ఎన్నుకున్నట్టు చెప్పారు. ధర్నాలు చేసే రాజకీయ నాయకులపై కార్యకర్తలపై కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీ పిరికిపంద చర్య అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణినాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకన్న, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల కృష్ణాకరరావు, ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి చేయూత అందించాలి

పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పద్మశాలీ యువతకు చేయూతనందించాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిట్ల రాజా రవితేజ ఆధ్వర్యంలో సింగరేణి ఇల్లందు క్లబ్ మంజూర్ నగర్‌లో పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... మొట్ట మొదటిగా పద్మశాలి సంఘం వరంగల్ జిల్లాలో స్థాపించినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాలలో పద్మశాలి ఉద్యోగుల సంఘం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర రాజధానిలో కమ్యూనిటీ భవనం కలిగిన ఏకైక కుల సంఘం పద్మశాలి ఉద్యోగుల సంఘం భవనమని గుర్తు చేశారు. పద్మశాలి యువతకు ఉద్యోగ వ్యాపార రంగాలలో అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, ఏఎస్‌పి వేముల శ్రీనివాస్, ప్రొబేషనరీ ఎక్సైజ్ వేముల శ్రీనివాస్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ కోడూరి నవీన్‌కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ బేతి కవిత, ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ పిట్ట సత్యనారాయణ, బూర్ల కృష్ణప్రసాద్, సింగరేణి డీజీఎం శ్రీనివాస్, ఎస్ఈ వీరేశం. బీకేటిపి జెన్కో ఆదెపు వేణుగోపాల్, ప్రభుత్వ హాస్పటల్ ఇందిరా, టీజీ జెన్కో డీఈ రాజ్‌కుమార్, పీజీ జెన్కో డీఈ లక్ష్మన్, టీజీ జెన్కో డీఈ ఎస్ మధు, జిల్లా కోశాధికారి వంగ కు మారస్వామి, కుసుమ సుధాకర్, కార్యవర్గ సభ్యుల పాల్గొన్నారు.

మొక్కజొన్న విత్తనాలు విత్తుకోవచ్చు

మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్

నవతెలంగాణ - ములుగు



వరి కొయ్యకాల్లో దుక్కి దున్నకుండానే మొక్కజొన్న విత్తనాలు నాటుకో వచ్చని మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్ తెలిపారు. ములుగు మండలం లోని సర్వాపూర్, కన్నాయిగూడెం, మల్లంపల్లి, రామచంద్రాపూర్, జాకారం గ్రా మాలలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా వరి వెదజల్లే పద్ధతి, మొక్క జొన్న పంటలో జీరో టిల్లెజ్, జంట వరుస పద్ధతి క్షేత్ర ప్రదర్శన గురువారం ని ర్వహించారు. వరిలో వేదజల్లే పద్ధతి ద్వారా రైతులకి విత్తనం ఆదా అవడమే కా కుండా పంట 7-10 రోజులు ముందుగా కోతకు వస్తుందన్నారు. నారు పెంప కానికి అవసరమయ్యే ఖర్చు, కులీల కోరతను అధిగమించొచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికా రులు రవికుమార్, యువరాణి, జ్యోతి, జ్యోతి రాణి, కావ్య పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండలశాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ లోని ఎంఆర్సీలో డీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ గురువారం డీటీఎఫ్ మహదేవపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు మడక మధు అధ్యక్షతన కార్యక్రమం చేపట్టారు. స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి హాజరై ఆవిష్కరించారు. మహదేవపూర్ జెడ్పి హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలరాష్ట్రస్థాయిలో బెస్ట్ స్కూల్ గా ఎన్నికై నందుకు ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులను అభినందించారు. డిసిసి ఉపాధ్యక్షులు గదె సమ్మిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, సహ కార సంఘం మాజీ అధ్యక్షులు వామన్‌రావు, కాంగ్రెస్ పార్టీ కాటారం ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి రమణారెడ్డి, జిల్లా బాధ్యులు దేవేంద్ర, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో సీపీఐ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటేలా సమన్వయంతో పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. సీపీఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి అధ్యక్షత వహించగా రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులకు భవిష్యత్ కర్తవ్యాలపై దిశా నిర్దేశం చేశారు. ముందుగా ఇటీవల అకాల మరణం చెందిన వారికి సంతాపాన్ని తెలిపారు. జిల్లాలో 12 మండలాల్లో పార్టీ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. మండలాల్లో పార్టీ ప్రజాసంఘాల కమిటీలు వేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని, పోటీ చేసే వ్యక్తుల గెలుపు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. పార్టీ సభ్యత్వం 25 శాతం పెంచి వెంటనే పూర్తి చేసి రాష్ట్ర పార్టీకి అందజేయాలన్నారు. పార్టీ శతజయంతి ఆవిర్భావ వేడుకలు సంవత్సరం పాటు నిర్వహించాలని అన్నారు. 24న భగత్ సింగ్ కాలనీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరుకానున్నారని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, జిల్లా సమితి నాయకులు రమేష్ మామిడాల సమ్మిరెడ్డి, పెంట రవి, అన్నారపు రాజేందర్, మాతంగి రామచందర్,ఎం విజేందర్ జి శ్రీనివాస్, నబి, రాజయ్య, కుమారస్వామి, కుదుదుల వెంకటేష్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.





టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని గురువారం మండలం విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి జే రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే పేద బడుగు బలహీనవర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలపై ఉందని తెలిపారు. మండల అధ్యక్షులు దబ్బ కట్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లుల క్లియర్ చేయాలని 317జిఓలో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దనుసరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి టి రవీందర్, ఉపాధ్యక్షులు దేవేందర్ కోశాధికారి ఎం రాజు, కార్యదర్శులు బి రాజు, బి వీర్య ప్రవీణ్, శివరాం, కోటిలింగం, టి మంగ్యా, సీనియర్ నాయకురాలు తాటి ముత్తమ్మ పాల్గొన్నారు.



పిఆర్‌టియు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

పిఆర్‌టియు టిఎస్ గూడూరు మండల శాఖ గోడ స్టిక్కర్ క్యాలెండర్‌ను మండల అధికారి జె రవికుమార్ మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలోరాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాసమల్ల లక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరునగరి నమ్మాలవార్, వెనక విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్ అలీ, పిఆర్‌టియు టి ఎస్ గూడూరు మండలం శాఖ తరపున అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, బాలికల ఆశ్రమ పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాత, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, మాచర్ల కాంప్లెక్స్ హెచ్‌ఎం మంగీలాల్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఊక లక్ష్మయ్య, ఎం బాల మురళీధర్, వాంకుడోత్ రాముడు జిల్లా కార్యదర్శి కమలాకర్‌రెడ్డి, అనిల్‌కుమార్ జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు బి రేణుక, మండల కార్యదర్శి మంచోజు మనోహర్, బోల్లం గోపి,పగడయ్య, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర


టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఎంఈవో బుధారపు శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర వెంకన్న, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రభాకర్‌తో కలిసి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేసే విధానంలో టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గండమాల రోశయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-కురవి

కురవి మండలనికి చెందిన గండమాల రోషయ్య ఐదేండ్లుగా వివిధ పత్రికలలో పని చేస్తూ ఎస్6 జిల్లా స్టాపర్ అవకాశం రావడంతో గురువారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల మిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్‌నాయక్, తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేష్, కొప్పుల శ్రీనివాస్, పొన్నబోయిన వెంకన్న కురవి సోషల్ మీడియా ప్రతినిధి దడిగల రవి, పాల్గొని సన్మానం చేసిన ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పిడిమర్తి ఉపేందర్ హర్షం వ్యక్తం చేశారు.



సౌర విద్యుత్తు వినియోగంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని గురువారం కొత్తగూడ పాఠశాల సమావేశ మందిరంలో పేసా మొబిలైజర్లకు సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ సమావేశంలో 4 ఎకరాలు కలిగి ఆర్వో యఫ్‌ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లిస్తే ఆ భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించారు. నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించారు. ఈ పథకానికి ఆసక్తి కలిగిన ఆర్వో యఫ్ ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఏటునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ దేశిరామ్, డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ, తహసీల్దార్, ఎంపి డి ఓ, ఏ టి డి ఓ భాస్కర్, ధరవత్ సారయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యుత్ శాఖ ఏ ఈ లు గంగారం, గూడూరు, అయోధ్య పురం పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆగబోయిన రవి, పూనెం సందీప్ కుమార్, శ్రీ కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, మాజీ ఎంపి పి లు ఈసం సమ్మయ్య, దారం స్వామి, మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం మండలాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు ఘన సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలో ని కాట్రపల్లి గ్రామంలో గురువారం పీఏసీఎస్ దన్నసరి ఆధ్వర్యంలో ధాన్యం, కొనుగోలు రికార్డ్ స్థాయిలో 25వేల బస్తాలను కొనుగోలు చేసి రైతులకు సహాయ సహకారాలు అందించినందుకు హమాలీలకు, సెంటర్ ఇన్చార్జి మహేష్‌కు రైతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోతు దసురునాయక్ పాల్గొని మాట్లాడుతూ గతంలో రైతుల ధాన్యం లో నుండి ఒక క్వింటాలకు ఐదు కిలోల చొప్పున తరుగు పేరుతో దోపిడి చేస్తూ తేమ శాతం తాలు ఉందని కటింగ్ చేస్తూ రైతులను ఎన్నో, ఇబ్బందులకు గురి చేశారని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో రైతుల వడ్లు కాంటాలు కాగానే సంబంధిత మిల్లులకు ప్రభుత్వమే వాహనాల ద్వారా రైతులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తూ సకాలంలో రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జల్లి ఏలియా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదురబోయిన సూరయ్య, జల్లి రవీందర్, అడప రవీందర్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

యుటిఎఫ్‌తోనే ప్రభుత్వ విద్యారంగం బలోపేతం

2025క్యాలెండర్ ఆవిష్కరణలో
సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ దయాకర్

నవతెలంగాణ-మరిపెడ

బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేయటంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఎనలేని కృషి చేస్తుందని, అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని మరిపెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సామాల దయాకర్ అన్నారు. మరిపెడ శివారు గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ 2025 క్యాలెండర్‌ను, డైరీని సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుతో కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న పోరాటాలు ఉపాధ్యా యుల సంక్షేమం కోసమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అనంతరం రామచంద్రు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని యుటిఎఫ్ సభ్యులు పూర్తి అంకిత భావంతో పని చేస్తారని అన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనాచారి మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో యూటీఎఫ్ ముందుకు సాగుతుందన్నారు. రానున్న ఎమ్మెల్సీ



ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం ప్రశ్నించే గొంతుకను చట్టసభల్లో పంపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలన్నారు. సమగ్రశిక్షణ ఉద్యోగ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించి వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు లింగానాయక్ గురుకులాల రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, మండల బాధ్యులు దేవుల నెహ్రూ, కళ్యాణి, యాకయ్య ,ప్రసాదరావు ,మధుకర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల అధ్యాపక బందం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల ఐక్యతకు రామా శ్రీనివాస్ కృషి

నవతెలంగాణ-కురవి

పద్మశాలీల ఐక్యతకు, అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, మహబూబాబాద్ జిల్లా బాధ్యులు వేముల వెంకన్న అన్నారు. గురువారం రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ రామా శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కురవి మండలం నేరడ గ్రామంలో అమ్మ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా రామా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే పేద పిల్లలను అక్కున చేర్చుకుని ప్రతి రోజూ వారందరికీ భోజనం పెట్టిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని కొనియాడారు. ఆయన సంఘానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండెం రమేష్, కురవి మండల అధ్యక్షుడు దేవరశెట్టి మల్సూర్, పద్మశాలి సంఘం గౌరవ సలహాదారు కొండబత్తుల



యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు,పట్టాభి లక్ష్మయ్య, కొండబత్తుల వెంకన్న, మిట్టకోల సత్యనారాయణ, ఉరుకొండ శ్రీరాములు, కాముని కుమారస్వామి, చిన్న గూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, కేసముద్రం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు బత్తుల రమేష్, జిల్లా పాత్రికేయ సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్, చిట్యాల వీరన్న, దిగిజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానుకోటలో ఏఐయుకేఎస్ ప్రదర్శన

రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైనారని విమర్శించారు. మోడీ గత 11 సంవత్సరాల క్రితం రైతుబండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకొస్తానని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని అన్నారు. బహుళ జాతి కార్పోరేట్ కంపెనీల లాభాల కోసం విత్తనాల నుండి పురుగుమందులు ఎరువుల వరకు విపరీతమైన ధరలు పెంచి రైతులపై మోయలేని భారాన్ని మోపారన్నారు.. రైతు భరోసా సాగు చేస్తున్న రైతులందరికీ ఒకేసారి ఇయ్యాలని అన్నారు. ప్రైవేట్ అప్పులతో రైతాంగం దివాలా తీసి అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ మహబూబాబాద్



జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు భరోసాను 15వేల నుండి 12వేలకు తగ్గించటం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ముంజపల్లి వీరన్న, బిళ్లకంటి సూర్యం, పూణేం ప్రభాకర్, ఊడుగుల రాములు, జక్కుల యాకయ్య పాల్గొన్నారు.

రిటైర్మెంట్ వయస్సు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

-టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

పదవి విరమణ వయసు పెంచాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ కోరారు. గురువారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ కార్యకర్తల సమావేశం మండల శాఖ అధ్యక్షులు గణపురం బిక్షపతి అధ్యక్షతన స్థానిక టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచాలనే నిర్ణయం ఎంతోమంది నిరుద్యోగులకు నష్టదాయకమని, వారు ఏండ్ల తరబడి ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న సందర్భంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అన్నారు. ఈనిర్ణయాన్ని వెంటనే వెనక్కి



తీసుకోని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ రామలింగారెడ్డి, మోహన్, మంగీలాల్, ప్రకాష్, వీఎండీ రఫిక్, సోమ రవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డును ప్లాట్లుగా చేసి విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం అంగడి ప్రాంతంలో లేఔట్‌లోని రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎంసీపీఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ డిమాండ్ చేశారు. కేసముద్రంలో గురువారం తాహసిల్దార్ దామోదర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ మాట్లాడుతూ కేసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి ప్రాంతంలోని సర్వే నెంబరు 262/31లో 1) సారకండ్ల కొమురారెడ్డి, 2) సారకండ్ల సత్తిరెడ్డి, 3) సారకండ్ల వేణుగోపాల్‌రెడ్డిలకు చెందిన 5305చ.గజాల స్థలం కలదని తెలిపారు. దాదాపు 20ఏళ్ల క్రితం ఈ 5305చదరపు గజాల స్థలంలోంచి 4230 చదరపు గజాల స్థలాన్ని 19 ప్లాట్లుగా 1075 చదరపు గజాల స్థలాన్ని 20 అడుగుల వెడల్పుగల రోడ్డుగా ప్రతిపాదిత లేవుట్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ భూమి ప్రభుత్వ సర్వే నెంబరు కావడంతో ఇంటి నెంబరుపై రిజిస్ట్రేషన్ చేస్తూ అన్ని ప్లాట్లను దశాబ్దాల క్రితమే అసలు యజమానులు విక్రయించినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్నేళ్లకు ప్రతిపాదిత లేవుట్లోని 1075 చదరపు గజాల 20ఫీట్ల రోడ్డు



స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి కొంతమంది అక్రమంగా విక్రయించినట్లు చెప్పారు.ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో అధికారులు విచారణకు వస్తున్నట్లు తెలుసుకున్న గ్రామపంచాయతీ నిర్వాహకులు రోడ్లను ప్లాట్లుగా విక్రయించిన డోర్ నెంబర్లను అకస్మాత్తుగా రద్దు చేసినట్లు ఆరోపించారు.ఈ అక్రమ విక్రయాలపై విచారణ జరిపి, ఈ రోడ్డు స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రజలకు అవసరమయ్యే రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వారి వెంట దయ్యాల కుమార్, ఉల్లి ప్రతాప్, ఎస్.యాకయ్య తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు 2025-2026 విద్యా సంవత్సరం కు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ ఎండి అక్తారు జ్మా మాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరవ తరగతిలో 100 సీట్లు 7,8,9,10 తరగతులకు మిగిలిన సీట్లు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చివరి తేదీ28 ఫిబ్రవరి2025 ఉంటుందన్నారు.



రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రేస్సా జిల్లా కార్యదర్శి ఎంఎ ఫిరోజ్, భగవాన్ రెడ్డి, నాగరాజు, శారద, కష్ణవేణి, శ్వేత, విజయ, అన్ని మండలాల తాహసిల్దారులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెల్ప్ లెర్నింగ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-గార్ల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ లెర్నింగ్ ప్రోగ్రాన్ని ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఐ.వి రాజకుమారి తెలిపారు.ఈ సమావేశంలో హెల్ప్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎస్. కరుణాకర్ పాల్గొని మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కోకోవాల్సిన పరిస్థితులు వారిలో భయాలను పోగొట్టి మంచి ఫలితాలు సాధించడానికి అవసరమైన వ్యక్తిగత నైపుణ్యాలను అనేక ఉదాహరణలతో వివరించారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఐ.చాప్ల, ఎ.ప్రసాద్‌రావు, సత్యనారాయణ, బి. జోగ్య, వేముల రవీందర్, జి. సోమన్న, టి. నాగేశ్వరరావు, రాంబాబు, యూ.శ్రీనివాస్, జి.సుజాత, లక్మల్ ఉన్నారు.



ఫాతిమాషేక్ 194వ జయంతి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్థిక అసమానతలపై పోరాడిన దేశాలే ఫాతిమా షేక్ అని మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కంకరబోడ్‌లో ఫాతిమాషేక్ 194వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు పాల్గొని మాట్లాడారు. పీడిత అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన వీరవనిత అన్నారు. మహాత్మా జ్యోతిరావుఫూలే, సావిత్రి బాయిఫూలే అడుగుజాడలలో నడిచిన మహనీయురాలు ఫాతిమాషేక్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఖాజా (బాబు) అక్రమ్, యూసఫ్, జాకీర్, యాకూబ్, రమేష్, ఇఫ్తేఖార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

నవతెలంగాణ-బయ్యారం



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బయ్యారం మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమన్వయంతో కష్టపడి పని చేసి ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు అందించారని అన్నారు. గ్రామాల్లో కార్యకర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు, పొరపాట్లు ఉంటే వాటిని గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలను అందరిని కూర్చోపెట్టి ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సమన్వయ పరుస్తూ ముందుకు ప్రయాణం చేయాలని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమవంతు కృషి చేసి పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉద్యమించాలి

-ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్

నవతెలంగాణ-మరిపెడ

భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలుకు విద్యార్థి లోకం ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్ అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే టీచర్ ఉద్యోగ నియామకాల్లో మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయని మరల గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ , హాస్టల్స్ వార్డెన్ తదితర ఇతర ఉద్యోగ నియామకాల పరీక్షలు నిర్వహిస్తూ ఎస్సి కోటాలో ఉన్న ఉద్యోగాలను మాదిగలకు దక్కకుండా మాలలకు దోచిపెట్టే కుట్రలుజరుగుతున్నాయన్నారు. మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం పై మాదిగ విద్యార్థులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని మన ఉద్యోగాల కోసం హక్కుల కోసం భవిష్యత్తు కోసం యుద్ధ సైనికులుగా మారి వర్గీకరణను అమలు చేయించుకోవాలని కోరారు.ఎస్సీ వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ తీసుకునే ఉద్యమ కార్యాచరణకి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-వరంగల్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేకల వెంకటేశం గార్డెన్‌లో బుధవారం రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రాష్ట్రంలోని ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర కార్యవర్గంలో వరంగల్ జిల్లా నుండి వడుప్స ట్రస్మా (తెలంగాణ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్సె క్రటరీగా ఎన్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆడెపు శ్యామ్ (సాంబమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోడం శ్రీధర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా జ్ఞానేశ్వర్ సింగ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ మెంబర్స్‌గా వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ ఏ వీరస్వామీ, జనరల్ సెక్రెటరీ బిల్లా రవి, సతీష్ కుమార్, వెంకటేశ్వర్లు, సంఘ వెంకట్రాజం , కిరణ్ కుమార్,రాజు కమిటీ సభ్యులుగా ఎన్నిక అయ్యారు, ఈ రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన ట్ర స్మా రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



చెరువు నీటిని విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

పట్టణంలోని కొనారెడ్డి చెరువు నుండి కొత్త కాలువ ద్వారా యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలని కోరుతూ తహసిల్దార్ విజయ సాగర్‌కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో రైతులు తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ మంచాల రామకష్ణ రైతులు అనిమిరెడ్డి మల్లారెడ్డి, ఎలికట్టే ముత్తయ్య, కందుగుల రాజు, రాజబోయిన మధు, చందు వెంకట స్వామి, యాకుబ్‌పాషా, సింగరబోయిన శంకరయ్య, గుగులోతు రవి, గుగులోత్ సురేష్, గుగులోత్ రాములు, బక్కతట్ల రాజు, రాజబోయిన మల్లయ్య, జక్కుల మల్లయ్య తదితరులు ఉన్నారు



ఇండ్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

- జిల్లా అధికారులకు గొర్రెకుంట బాధితుల విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెగుటలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని బాధితులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బాధితులు గురువారం గీసుగొండ తహసిల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెకుంట మెయిన్ రోడ్ 60 ఫీట్లు వెడల్పు చేయడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఇండ్లు కూలిపోయిన దళిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. ఇండ్లు కోల్పోయిన దళితులకు సొంత స్థలాలు లేవని, అద్దె కట్టే ఆర్థిక స్తోమత లేనందున ప్రభుత్వం వీరికి 120గజాల స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ల్యాదాల్ల ఆనందం, ఏలగొండ ప్రవీణ్, కట్కూరి రవి, బల్లా రాజ్ కుమార్, నవీన్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, మనోజ్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్‌కు పితృవియోగం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని రాజు తండ కు చెందిన పుల్లూరు మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్‌కు పితృవియోగం జరిగింది. రమేష్ తండ్రి జాటోత్ రుప్లా నాయక్ (70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. రూప్లా నాయక్ మతదేహంపై పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల నాయకులు బానోత్ రవి పూల మూలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, రమేష్‌ను పరామర్శించి మనోధైర్యం అందించారు. నివాళు లు అర్పించిన వారిలో మాజీ ఎంపి టి సి ధార్న ముత్తయ్య మాజీ ఉప సర్పంచ్ బానోత్ సురేష్,మండల నాయకులు బి.నాగేశ్వరరావు, కిషన్, బానోత్ హతిరాం,మాజీ సర్పంచ్ భూక్య రాంబాయి హరిలాల్,,గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యుజీసీ మార్గదర్శకాల పత్రాలు దహనం

నవతెలంగాణ-నర్సంపేట



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రవేట్ కళాశాల ముందు యూజీసీ మార్గదర్శకాల పత్రాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అకడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్ ల విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని,కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతి స్తున్నాయని, ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందన్నారు. ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుందని, అసోసియేట్ ప్రొఫెసర్, వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్ల సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రమైన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, గంట అనిల్, బుర్ర చందు, కంచ అఖిల్, బోళ్ల రాకేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబంలో తొలగని విషాదఛాయలు

- కర్ర రవీందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి



తెలంగాణ ఉద్యమకారుడు కర్ర రవీందర్‌రెడ్డి కుటుంబంలో విషాదఛాయలు తొలగడం లేదు.. రోడ్డు ప్రమాదంలో ఎదిగిన కుమారుడు కర్ణాకర్‌రెడ్డి అకాల మరణం ఘటన నుండి తేరుకోక ముందే బుధవారం తల్లి అమతమ్మ (76) గుండెపోటుతో మృతి చెందారు. దాంతో ఉద్యమ కారుడు రవీందర్‌రెడ్డి కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉద్యమకాడి స్వగ్రామం కొండూరుకు విచ్చేసి మృతురాలి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. తదుపరి వెంకటేశ్వరపల్లి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకుడు షైక్ నాన్నసాహెబ్, ఏకే తండా గ్రామానికి చెందిన నాయకుడు మూడు చక్రు, బంధనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చుక్క రమేష్ తండ్రి సుక్క కుమార్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు ఆకాలమరణం చెందడం బాధాకరం అన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జిల్లా సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి

నవతెలంగాణ-వరంగల్



పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని ఏఐయూకే ఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ కలెక్టర్ కార్యాల యంలో పీ.ఆర్.ఓ. పీ.విశ్వ ప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్ద తు ధరలు నిర్ణయించి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. దేశ రైతాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు.గత ఏడాది ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించిన రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను రద్దు చేయాలని, ఉద్యమం సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అజిత్‌సింగ్ దల్లేవాలతో చర్చించి దీక్షను ఉపసంహరణ చేయించి ఆయన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభా రత ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి మైదం పాణి, ఏఐయూకేఎస్ వరంగల్ జిల్లా నాయకులు అర్షం సుధాకర్, సతీష్ ,ప్రకాష్, రమేష్ ,నరేష్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రామ శ్రీనివాస్ వర్ధంతి

నవతెలంగాణ-సంగెం

పద్మశాలీల ఐక్యతకు, అభ్యున్నతికి రామ శ్రీనివాస్ ఎనలేని సేవ చేశారని, భారతదేశ చరిత్రలోనే పద్మశాలి సంఘాన్నితెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ చేసిన ఘనత రామ శ్రీనివాసుకే దక్కుతుందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి అన్నారు.గురువారం సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో రామ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ రామ శ్రీనివాస్ మోక్షారామా ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని, అమ్మ ఒడి పేరుతో అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని,వరల్డ్ పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు రామ శ్రీనివాస్ అనిస్మరించుకున్నారు.ఈ కార్య కమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంతం వేణు, కార్యవర్గ సభ్యులు బూర ప్రకాష్, బిట్ల రామకృష్ణ, కందగట్ల సంపత్, బిట్ల తిరుపతి, కందగట్ల వెంకటేశ్వర్లు, పేరాల లక్ష్మీనర్సయ్య, బిట్ల వేణు, ఇప్పకాయల రాజనరేంద్ర, పులిపాటి మధు సుధాన్ ,కటకం భిక్షపతి, అందె కృష్ణమూర్తి, బిట్ల ఉప్పలయ్య, ఇప్పకాయల లక్ష్మీ నారాయణ, భిక్షపతి, బిట్ల నవీన్ పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్స్‌కు ఐడి కార్డ్స్ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు గురువారం వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి ఐడి కార్డులు పంపిణీ చేశారు. గురువారం వరంగల్ నగరంలో జరిగిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించిన హక్కులు, ఇతర విషయాలలో తమ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో సాంబశివరావు, మట్టేవాడ సీఐ గోపి, సొసైటీ అధ్యక్షుడు సంజీవరావు ప్రధాన కార్యదర్శి మల్లిక కోశాధికారి వెంకట మల్లు ప్రతినిధులు దస్తగిరి టీఎన్జీవో ఎస్ నాయకులు మోహన్‌రావు, కోలా రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.